వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

గురువారం, 30 మే, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష!.. 1 నుంచి వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు

అభ్యర్థులకు అందుబాటులో నమూనా ఓఎంఆర్‌లు

హైదరాబాద్: రాష్ట్రంలో 563 గ్రూప్-1 సర్వీసుల పోస్టులకు జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతిస్తామని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు అంటే.. ఉదయం 10 గంటల తరువాత గేట్లు మూసివేస్తామని వెల్లడించారు. జూన్ 1 మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రిలిమినరీ పరీక్ష హాల్‌టికెట్లు కమిషన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల జవాబు పత్రాలు మూల్యాంకనం చేయబోమని - మిగతా 2వ పేజీలో



అధికారిక చిహ్నంలో మార్పులపై కసరత్తు

'జయ జయహే తెలంగాణ' స్వరాలకు తుది మెరుగులు

13.30.. 2.30 నిమిషాల నిడివితో రెండు గీతాల రూపకల్పన

అందెశ్రీ, కీరవాణి, రుద్ర రాజేశంలతో సీఎం రేవంత్ భేటీ

చిహ్నంపై నేడు వివిధ పార్టీలతో ప్రత్యేక సమావేశం

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ సమయంలో ఉర్రూతలూగించిన అందెశ్రీ గీతం 'జయ జయహే తెలంగాణ' స్వరాలకు సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇందులో పూర్తి గీతాన్ని 13.30 నిమిషాల నిడివితో రూపొందించారు. రాష్ట్ర అధికా రిక కార్యక్రమాల్లో, జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు తెలంగాణకు వచ్చిన సందర్భంగా ఆలపించడానికి వీలుగా.. 2.30 నిమిషాల నిడివితో మరో గీతాన్ని రూపొందిస్తున్నారు. ప్రధాన గీతం ప్రాధాన్యత తగ్గకుండా అందెశ్రీ దీన్ని తీర్చిదిద్దారు. ఈ రెండు గీతాలకు కీరవాణి స్వరాలను సమకూరుస్తున్నారు. ఇటీవల కీరవాణి మ్యూజికల్ స్టూడియోకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డికి ఈ రెండు గీతాలకు సంబంధించి పలు స్వరాలను ఆయన వినిపించారు. వాటిలో కొన్నింటికి తుది మెరుగులు దిద్దాల్సిందిగా ముఖ్యమంత్రి సూచించడంతో.. ఆ మేరకు మార్పులు చేర్పులు చేశారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కీరవాణి, అందెశ్రీలతో సీఎం భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు కీరవాణి బృందంలోని వారు తుది స్వరాలు వినిపించారు. వాటిపై వారిద్దరు సంతృప్తి వ్యక్తం చేశారు. కీరవాణి సహా గాయనీ గాయకులను అభినందించారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున వీటిని అధికారికంగా విడుదల చేయనున్నారు. అంతకంటే ముందు.. ఈ గీతాలను, స్వరాలను మంత్రివర్గ సహచరులకు కూడా వినిపించి, వారి ఆమోదం అనంతరం ప్రజాబాహుళ్యంలోకి విడుదల చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర చిహ్నంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో చర్చిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో కోదండరాం, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు

ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం

రాష్ట్ర అధికారిక చిహ్నం తుది రూపుపై జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. చిహ్నంలో మార్పులు చేర్పులపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో ఆయన చర్చించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చిహ్నంలో రాచరికపు గుర్తులున్నాయని, వాటిని తొలగించాలని ఇప్పటికే రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఈమేరకు.. చిత్రకారుడు పలు నమూనాలు సిద్ధం చేశారు. ప్రజలు, ప్రజాజీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నారు. వీటిని మంత్రివర్గ సహచరులకు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చూపించి, వారి సలహాలు, సూచనలు కూడా స్వీకరించి.. తుది రూపు ఇవ్వాలని రేవంత్ నిర్ణయించారు. దీనిపై గురువారం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో వివిధ పార్టీలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నారు. ఈ చిహ్నాన్ని కూడా జూన్ 2న ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, తెజస అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ ఐకాస నేత రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, మాజీ ఎంపీ బలరాం నాయక్, కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ పాల్గొన్నారు.

రూ.500 కోట్ల సర్కారు భూముల కబ్జాయత్నం భగ్నం

హైదరాబాద్ సమీపంలోని గంధంగూడలోని 9.36 ఎకరాలపై అక్రమార్కుల కన్ను

తప్పుడు పత్రాలతో సొంతం చేసుకునేందుకు ఓ మాజీ కార్పొరేటర్ పన్నాగం

ఆధారాలు సమర్పించకపోవడంతో ప్రహరీ, గుడిసెలను కూల్చేసిన రెవెన్యూ అధికారులు

హైదరాబాద్- బండ్లగూడజాగీర్: హైదరాబాద్ సమీపంలోని గండిపేట మండలంలో రూ.500 కోట్ల సర్కారు భూముల కబ్జాకు యత్నించిన అక్రమార్కులపై రెవెన్యూ అధికారులు కన్నెర్ర చేశారు. గండిపేట మండలం గంధంగూడ గ్రామంలోని సర్వే నంబరు 51లో 9.36 ఎకరాల భూమికి సంబంధించి కోర్టుకు తప్పుడు పత్రాలు సమర్పించి.. స్థలం చుట్టూ రేకుల ప్రహరీ నిర్మించారు. బహుళ అంతస్తుల భవనాలు నిర్మించేందుకు ప్రణాళిక రచించారు. రెవెన్యూ అధికారులు వచ్చి ప్రహరీని కూల్చేస్తారన్న - 2వ పేజీలో

పత్తి విత్తనాలకు కొరత లేదు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్: రాష్ట్రంలో పత్తి విత్తనాలకు కొరత లేదని, రైతుల అవసరాల మేరకు విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి ఫిబ్రవరి, మార్చి నెలల్లో విత్తన కంపెనీలతో సమావేశాలు నిర్వహించి నిల్వలను సిద్ధం చేసినట్లు చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు ఒకే కంపెనీకి చెందిన పత్తి విత్తనాల కోసం అడగడంతో డిమాండ్ మేరకు వారిని వరుసలో నిలబెట్టి ఒక్కొక్కరికీ రెండేసి ప్యాకెట్ల చొప్పున ఇస్తున్నట్లు వివరించారు. రైతులను వరుసగా ఉంచే సందర్భంలో వారిమీద లాఠీఛార్జి జరిగిందని ప్రతిపక్ష నాయకులు ప్రచారం చేయడం కర్షకుల నైతికస్థైర్యాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ఎరువులకు కూడా ఎలాంటి ఇబ్బందులేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విత్తనాలు, ఎరువుల విషయమై బుధవారం సచివాలయంలో మంత్రి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "మూడు రోజులుగా పత్తి విత్తనాలకు కొరత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈసారి వానాకాలం సీజన్‌లో 55 లక్షల ఎకరాల్లో సాగవుతుందని అంచనావేసి.. 1.24 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్ల నిల్వ కోసం ప్రణాళిక రూపొందించాం. బుధవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా 51,40,405 ప్యాకెట్లు వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉండగా.. 10,39,040 ప్యాకెట్లను రైతులు కొనుగోలు చేశారు. ఒకే కంపెనీ విత్తనాలను రైతులు అడగడం వల్ల కొన్నిచోట్ల రద్దీ కనిపిస్తోందే తప్ప ఎక్కడా ఎలాంటి కొరత లేదు. ఈ వానాకాలంలో రూ.109.15 కోట్ల సబ్సిడీతో 1.95 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేయాలని ప్రతిపాదించి, ఇంతవరకు 54,162 క్వింటాళ్లు రైతులకు విక్రయించాం. కొన్ని సొసైటీల పరిధిలో రైతులకు ముందుగానే విత్తనాలు వచ్చాయనే సమాచారం ఇవ్వడం గందరగోళ పరిస్థితులకు కారణమైనట్లు తెలిసింది. ఇలాంటి పరిస్థితులను సృష్టించేవారిని ప్రభుత్వం ఉపేక్షించదు. రైతులు ఒకే కంపెనీ, ఒకే రకం విత్తనాల కోసం పోటీ పడకుండా అందుబాటులో ఉన్న అన్ని రకాలను కొనుగోలు చేయాలి. నకిలీ విత్తనాలను విక్రయించేవారిపై ప్రభుత్వం కఠినంగా - మిగతా 2వ పేజీలో

వాళ్ల మాటలు రహస్యంగా విన్నాం

1,200 ఫోన్లు ట్యాప్ చేశాం

డిసెంబరు 4న ఎస్ఐబీలోని ఆధారాలను 45 నిమిషాల్లో ధ్వంసం చేశాం

'ట్యాపింగ్' కేసులో నిందితుడు ప్రణీత్‌రావు వాంగ్మూలం

తానొక్కడినే 8 ఫోన్ నంబర్లు వినియోగించినట్లు వెల్లడి

హైదరాబాద్: స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ)లో ఆధారాలను నిందితులు 45 నిమిషాల్లో ధ్వంసం చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు అంటే గత డిసెంబరు 4న రాత్రి 7.30 నుంచి 8.15 గంటల వరకు ఎస్ఐబీలోని కంప్యూటర్ల హార్డ్ డిస్కులను కట్టర్లతో కట్ చేసినట్లు వెల్లడైంది. ఈ మేరకు ఆధారాల ధ్వంసం కేసులో కీలక నిందితుడు, సస్పెండైన సిరిసిల్ల డీసీఆర్‌బీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావు పోలీసులకు వెల్లడించారు. న్యాయస్థానానికి సమర్పించిన అతడి నేరాంగీకార వాంగ్మూలం తాజాగా వెలుగులోకి వచ్చింది. అందులోని వివరాల ప్రకారం.. "ఎన్నికలు జరిగిన గతేడాది నవంబరు 30న ఫోన్ ట్యాపింగ్ నిలిపివేశాం. ఎగ్జిట్ పోల్స్ వెలువడిన అనంతరం ట్యాపింగ్‌కు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఆధారాలను, డాక్యుమెంట్లను ధ్వంసం చేయాలని ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశించారు. ఎన్నికల్లో భారాస ఓడిపోవడంతో డిసెంబరు 4న ఆయన తన పదవికి రాజీనామా చేశారు. కార్యాలయం నుంచి వెళ్లిపోయే ముందు ఆధారాల్ని చెరిపేయాలని ఆయన ఆదేశించడంతో కంప్యూటర్లు, సర్వర్లలోని ఆధారాల్ని ధ్వంసం చేయడంపై దృష్టి సారించాం. అదేరోజు రాత్రి సీసీటీవీ కెమెరాలను ఆపేయాలని ఆర్ఎస్ఐ అనిల్‌కుమార్‌కు సూచించాను. అందుకు ఆయన తొలుత నిరాకరించారు. ఆ విషయాన్ని ప్రభాకర్‌రావుకు చెప్పా. దీంతో తన ఆదేశాలను అమలు చేయాలని ప్రభాకర్‌రావు చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు.. అనిల్‌కుమార్ రాత్రి 7.30 గంటల సమయంలో సీసీ కెమెరాలను ఆపేశారు. అనంతరం కంప్యూటర్ సిస్టమ్స్, సర్వర్లకు సంబంధించిన 50 హార్డ్ డిస్కులను ఆర్ఎస్ఐ హరికృష్ణ తొలగించారు. అదే సమయంలో కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ నుంచి శ్రీనివాస్, అనంత్‌లతో పాటు మరో వ్యక్తి ఎస్ఐబీకి వచ్చి.. కొత్త సర్వర్లను, హార్డ్ డిస్కులను ఇచ్చారు. వీటిని పాత వాటి స్థానంలో అమర్చాం. పాతవాటిని హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ ఎలక్ట్రికల్ కట్టర్‌తో కట్ చేశారు. అనంతరం ధ్వంసం చేసిన హార్డ్ డిస్కులను బయటపడేశాం. నా సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ను ఫార్మాట్ చేశాను. పెన్‌డ్రైవ్‌లనూ పారేశాను. అదే నెల 13న ప్రభుత్వం నన్ను ఎస్ఐబీ నుంచి రిలీవ్ చేసి.. డీజీపీ కార్యాలయానికి - మిగతా 2వ పేజీలో

పోలీసుల అదుపులో ముగ్గురు తహసీల్దార్లు!

ఒక వీఆర్వోతో పాటు మరికొందరు కూడా..

అసైన్డ్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారమే కారణం

నల్లగొండ క్రైం/నిడమనూరు: అసైన్డ్ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారనే అభియోగంతో నల్లగొండ జిల్లాలో ము గ్గురు తహసీల్దార్లు, ఒక వీఆర్వోను టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. నిడమనూరు మండలం తుమ్మడం రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములను మార్తివారిగూడేనికి చెందిన మార్తి సురేందర్‌రెడ్డి, అతని కుటుంబసభ్యులు అక్రమ మార్గాల్లో పట్టా చేయించుకున్నారని, అదే గ్రామానికి చెందిన మార్తి వెంకట్‌రెడ్డి 2022లో విజిలెన్స్ అధికారులు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని సురేందర్‌రెడ్డితోపాటు ఆయన భార్య, తల్లిపేరుతో పట్టా చేశారని, అంతేగాక వీఆర్వో వద్ద అసిస్టెంట్‌గా పనిచేసే వ్యక్తి కూడా తన పేరుతోపాటు భార్య, తండ్రి పేరుతో ఏడు ఎకరాలు పట్టా చేయించుకున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఆ ఫిర్యాదుపై అప్పుడే రంగంలోకి దిగిన పోలీసులు, అధికార పార్టీ నేతల హస్తం ఉండడంతో విచారణ ముందుకు సాగించలేకపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరోసారి పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో అక్రమంగా పట్టా చేసుకున్న వారిలో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఒక తహసీల్దార్ ఫైల్ పె ట్టగా, మరొక తహసీల్దార్ ప్రభుత్వానికి, అసైన్డ్ కమిటీకి ఫా ర్వర్డ్ చేయగా, ఇంకో తహసీల్దార్ - మిగతా 2వ పేజీలో

'ప్లాస్టిక్‌ఫ్రీ జోన్'గా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

జూలై చివరినాటికి మార్చాలని సీఎస్ ఆదేశం

ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధం, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పించాలి

పంచాయతీరాజ్, అటవీశాఖ, పీసీబీ అధికారులతో సమీక్ష

హైదరాబాద్: అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను జూలై ఆఖరులోగా పూర్తి ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలన్నారు. బుధవారం సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎస్ మాట్లాడారు. కాగితపు సంచులు, జనపనార సంచులు, విస్తరాకులు మొదలైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. టైగర్ రిజర్వ్‌లో ప్లాస్టిక్ నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హరిత నిధి కింద ఉన్న నిధులను సంబంధిత ఆర్థిక సంవత్సరంలోనే వినియోగించుకోవాలని సూచించారు. అలాగే, మహబూబ్‌నగర్ జిల్లాలోని మైసమ్మ ఆలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ డోబ్రియాల్, పీసీబీ సభ్య కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, ఎండోమెంట్స్ కమిషనర్ హనుమంత రావు పాల్గొన్నారు.

3 నుంచి బడిబాట

నేడు అన్ని జిల్లాకేంద్రాల్లో సమావేశాలు

మార్గదర్శకాలు జారీ చేసిన విద్యాశాఖ

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించాలని అధికారులను ప్రభుత్వం - మిగతా 2వ పేజీలో

జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష!.. 1 నుంచి వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టంచేశారు. అభ్యర్థుల సౌకర్యార్థం ప్రతి అరగంట కోసారి బెల్‌మోగించి పరీక్ష సమయాన్ని తెలియజేస్తామని, అవసరమైతే అభ్యర్థులు ఇన్విజిలేటర్‌ను అడిగి సమయం తెలుసుకోవచ్చన్నారు. అభ్యర్థులకు వ్యక్తిగత సమాచారం ముద్రించిన ఓఎంఆర్ షీట్లు ఇస్తారు. అభ్యర్థులు ఓంఎఆర్, ప్రశ్నపత్రంలో ముద్రించిన నిబంధనలు సూచనలు పాటించాలి. అభ్యర్థుల సౌకర్యార్థం నమూనా ఓఎంఆర్‌ను కమిషన్ వెబ్‌సైట్లో ఇప్పటికే ఉంచారు. ఈ కాపీని డౌన్‌లోడ్ చేసుకుని అందులోని సూచనల ప్రకారం సరైన విధానంలో వివరాలు రాయడంతో పాటు బబ్లింగ్ చేయడాన్ని ప్రాక్టీస్ చేసుకోవాలి. అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్ష ముగిసేవరకు పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు. పరీక్ష ముగిశాక ఓఎంఆర్ పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అప్పగించాలి. హాల్‌టికెట్‌పై ముద్రించిన సూచనల కాపీని వెబ్‌సైట్లో పొందు పరిచారు. సూచనలు జాగ్రత్తగా చదివి, వాటిని పరీక్ష సమయంలో పాటించాలి. అభ్యర్థులు చేసే పొరపాట్లకు, ఓఎంఆర్, హాల్‌టికెట్లలోని నిబంధనలు పాటించకుంటే కమిషన్ ఎలాంటి బాధ్యతా వహించదు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చెప్పులు మాత్రమే వాడాలి. బూట్లు ధరించకూడదు. అభ్యర్థులకు బయోమెట్రిక్‌ను పరీక్ష కేంద్రంలో ఉదయం 9.30 నుంచి ప్రారంభిస్తారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) పేరును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)గా మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు.

3 నుంచి బడిబాట

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించింది. ఏ రోజున ఎవరేం చేయాలనే మార్గదర్శకాలను బుధవారంరాత్రి విద్యాశాఖ విడుదల చేసింది. నిర్ణయించిన తేదీల్లో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ఉపాధ్యాయులు తమ పరిధిలోని గ్రామాలు, శివారు గ్రామాలకు వెళ్లాల్సి ఉంటుంది. చదువుకోని పిల్లలను గుర్తించి, వారిని సమీపంలోని అంగన్‌వాడీలు, స్కూళ్లలో చేర్పించడం, ప్రభుత్వ స్కూళ్లల్లో ప్రవేశాలు పెంచడం, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించడం బడిబాట ఉద్దేశం. ఈ క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక బృందాలు, ఎన్‌జీఓల తోడ్పాటు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. 3 నుంచి 19వ తేదీ వరకు ఏ రోజు ఏం చేయాలనే వివరాలతో కూడిన షెడ్యూల్‌ను కూడా విద్యాశాఖ ప్రకటించింది.

కలెక్టర్ల నేతృత్వంలో కార్యాచరణ: 'జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో డీఈఓలు, ఎంఈఓలు, స్కూల్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ఈ నెల 30వ తేదీన వివిధ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తారు. బడిబాట కార్యక్రమ ప్రణాళిక ఖరారు చేస్తారు. జూన్ 10వ తేదీ నాటికి ప్రభుత్వ స్కూళ్లల్లో నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్, యూనిఫాం పంపిణీకి సిద్ధం చేస్తారు. సామాజిక సేవాసంస్థలు, ఎన్‌జీఓలు వివిధ వర్గాలను డీఈఓలు సమన్వయపరిచి, బడిబాటను ముందుకు తీసుకెళ్లాలి. ఎంఈఓలు, హెచ్‌ఎంలకు, టీచర్లకు బడిబాట దిశానిర్దేశం చేస్తారు. కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పిస్తారు. మండలపరిషత్ అధికారులు, ఎస్ఐ, వివిధ వర్గాల నేతృత్వంలో కమిటీలు ఏర్పాటు చేస్తారు. 'మండలస్థాయి కమిటీలను ఎంఈఓలు ఏర్పాటు చేస్తారు. ఏరోజు ఏం చేయాలనే కార్యాచరణను మండల పరిధిలో ఎంఈఓలు రూపొందిస్తారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారు. గ్రామస్థాయిలో కమిటీలు, బడిబాటపై అవగాహన, ప్రచార కార్యక్రమాన్ని స్కూల్ హెచ్‌ఎంలు నిర్వహిస్తారు. స్థానిక నేతల భాగస్వామ్యాన్ని తీసుకోవడంలో కీలక భూమిక పోషిస్తారు. బడిబాట ద్వారా గుర్తించిన విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియ చేపడతారు.

పత్తి విత్తనాలకు కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 12,28,457 టన్నుల ఎరువులున్నాయి. విత్తనాలు, ఎరువులపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. అయినా ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదం" అని తుమ్మల పేర్కొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు

మేలైన యాజమాన్య పద్ధతులతోనే పత్తి రైతులు అధిక దిగుబడులు సాధించే అవకాశముంటుందని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పేర్కొంది. హైబ్రిడ్ విత్తన రకాలన్నీ ఒకే తరహా దిగుబడులు ఇస్తాయని, రైతులు ఒకే రకమైన విత్తనాల కొనుగోళ్ల కోసం పోటీ పడాల్సిన అవసరం లేదని వర్సిటీ పరిశోధన సంచాలకుడు పి.రఘురామిరెడ్డి సూచించారు. "వర్షాధారంగా పంటను సాగుచేసే రైతులు మధ్యస్థంగా కాయలు వచ్చే హైబ్రిడ్ రకాలను ఎంపిక చేసుకోవాలి. నీటి వసతులు ఉన్నచోట, నల్ల భూములు ఉన్న ప్రాంతాల్లో పెద్ద కాయలు వచ్చే హైబ్రిడ్‌రకాలను ఎంపిక చేసుకోవచ్చు" అని వివరించారు.

పోలీసుల అదుపులో ముగ్గురు తహసీల్దార్లు!

(మొదటి పేజీ తరువాయి)

పట్టా జారీ చేసినట్టు తెలిసింది. ఈ విషయంపై హైకోర్టులో కేసు వేయగా, కోర్టు ఆదేశాలను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కేసు వేసిన వ్యక్తు లు మళ్లీ కోర్టును ఆశ్రయించడంతో.. కోర్టు ధిక్కరణ కింద అధికారులు, పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీంతో పోలీసులు బుధవారం ఆయా రెవెన్యూ అధికారులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు సమాచారం.

దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయండి

మంత్రి ఉత్తమ్‌కు ఎమ్మెల్యే కడియం, డా.కావ్య వినతి

హైదరాబాద్: పెండింగ్‌లో ఉన్న దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డా.కడియం కావ్యలు కోరారు. వారు మంత్రిని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడానికి ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం ఆవశ్యకమని మంత్రికి శ్రీహరి వివరించారు. దీనికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.

రూ.500 కోట్ల సర్కారు భూముల కబ్జాయత్నం భగ్నం

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తు అంచనాతో కొందరితో అప్పటికప్పుడు గుడిసెలు వేయించారు. వాటిని తొలగించేటప్పుడు ఆందోళన చేయిద్దామని ఆలోచన చేశారు. వారి పన్నాగాన్ని అధికారులు భగ్నం చేశారు. గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం రెవెన్యూ అధికారులు, పోలీసులు వెళ్లి.. అక్రమంగా వెలసిన గుడిసెలను, ప్రహరీని కూల్చేశారు. అవి సర్కారు భూములంటూ అక్కడ బోర్డులు పాతారు. కబ్జాకు పాల్పడిన వ్యక్తులపై క్రిమినల్ చర్యలు చేపట్టామని, పోలీసులకు ఫిర్యాదు చేశామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు.

పదేళ్ల క్రితం నుంచే ప్రణాళిక

గండిపేట్ మండలం గంధంగూడ గ్రామంలోని సర్వే నంబర్ 51లో 9.36 ఎకరాల సర్కారు భూములున్నాయి. జంట జలాశయాలకు సమీపంలో.. హైదర్షాకోట్, సన్‌సిటీ పక్కనే ఉండడంతో వాటిని ఆక్రమించేందుకు సుమారు పదేళ్ల క్రితం ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన ఓ మాజీ కార్పొరేటర్ ప్రయత్నాలు ప్రారంభించాడు. అప్పట్లో ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో భూములను సొంతం చేసుకునేందుకు ప్రణాళికలు రచించాడు. ఈ సర్వే నంబర్‌కు అటూ, ఇటూ ఉన్న భూముల వివరాలు తెలుసుకున్నాడు. అవి సర్కారు భూములు కావని, ముంతఖబ్ (వ్యక్తులు లేదా సంస్థలకు నిజాం ఇచ్చిన) భూములని పత్రాలు సృష్టించాడు. సబినా సుల్తానా అనే మహిళ, ఆమె వారసులు తమకు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ(జీపీఏ) ఇచ్చారంటూ హైకోర్టులో ఎ.అభిషేక్ పేరుతో నాలుగేళ్ల క్రితం రిట్ పిటిషన్ దాఖలు చేయించాడు. ఆ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించడంతో రంగారెడ్డి జిల్లా ట్రైబ్యునల్‌కు వెళ్లారు. సబినా సుల్తానా, ఆమె వారసులు జీపీఏ ఇచ్చిన ఎ.అభిషేక్‌కు భూములు కేటాయించాలంటూ ట్రైబ్యునల్ గతేడాది ఉత్తర్వులు జారీ చేసింది. వాటి ఆధారంగా అప్పటి జిల్లా కలెక్టర్ అవి పట్టా భూములేనంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ-పాస్ పుస్తకాల కోసం అభిషేక్ గతేడాది మే నెలలో ధరణిలో దరఖాస్తు చేసుకున్నాడు. ఆ తర్వాత శాసనసభ ఎన్నికలు రావడంతో ధరణిలో ఇతని పేరున భూముల మార్పిడి జరగలేదు. కానీ, ఈ-పాస్ పుస్తకం మాత్రం వచ్చింది.

ఆక్రమణకు యత్నించిన ప్రభుత్వ భూమి

సీఎం రేవంత్ ఆదేశాలతో బయటపడ్డ అక్రమం

ప్రభుత్వ భూముల కబ్జాలను తొలగించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఏడాది జనవరిలో రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూముల రికార్డులు పరిశీలిస్తుండగా గండిపేట్ మండలం గంధంగూడలోని 9.36 ఎకరాల సర్కారు భూమి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ముంతఖబ్ భూములపై ఉత్తర్వులు ఇచ్చే అధికారం జిల్లా ట్రైబ్యునల్‌కు లేదని తెలుసుకున్న రంగారెడ్డి కలెక్టర్ కె.శశాంక.. వాటిని నిలిపివేశారు. 1955 నుంచి అవి ప్రభుత్వ భూములుగానే ఉన్నాయంటూ అభిషేక్‌కు స్పష్టంచేశారు. దీంతో అతను ఈ ఏడాది మార్చిలో హైకోర్టును ఆశ్రయించారు. భూములను విక్రయించేందుకు అనుమతులు ఇవ్వాలని అభ్యర్థించారు. అభిషేక్ అభ్యర్థనను పరిశీలించి.. నిర్ణయం తీసుకోవాలంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తోపాటు రెవెన్యూ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. భూములకు సంబంధించిన ఆధారాలు సమర్పించాలని రంగారెడ్డి కలెక్టర్ శశాంక తాఖీదులు జారీ చేయగా.. వాటిని అభిషేక్ సమర్పించలేదు. దీంతో తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు యత్నించారంటూ అభిషేక్ కు నోటీసులు జారీ చేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వాళ్ల మాటలు రహస్యంగా విన్నాం

(మొదటి పేజీ తరువాయి)

సరెండర్ చేసింది. అనంతరం సిరిసిల్ల డీసీఆర్బీ డీఎస్పీగా బదిలీ చేసింది" అని తన వాంగ్మూలంలో ప్రణీత్‌రావు పేర్కొన్నారు.

1000-1200 ప్రొఫైళ్లు రూపొందించాం

"ఎస్ఐబీలో స్పెషల్ టాస్క్‌ల కోసం ఇద్దరేసి చొప్పున ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఏఎస్సైలతోపాటు ముగ్గురు కానిస్టేబుళ్లతో బృందం ఏర్పాటు చేశాం. కోదాడకు చెందిన గుండు వెంకటేశ్వరరావు మా సామాజికవర్గానికే చెందిన ఇన్‌స్పెక్టర్ కావడంతో ప్రభాకర్‌రావు సహకారంతో ఇంటెలిజెన్స్‌లోకి తీసుకొచ్చాం. ఏపీలోని కైకలూరుకు చెందిన ఇన్‌స్పెక్టర్ బాలే రవికిరణ్ నా బాల్య స్నేహితుడు కావడంతో అతడినీ తీసుకున్నాం. నమ్మకస్థులైన ఎస్సైలు హనుమంతరావు, శ్రీనివాస్.. ఏఎస్సైలు బ్రహ్మచారి, మాధవరావు.. హెడ్‌కానిస్టేబుళ్లు యాదయ్య, రఫీ.. కానిస్టేబుళ్లు హరీశ్, సందీప్, మధూకర్ రావులను మా బృందంలోకి తీసుకున్నాం" అని పేర్కొన్నారు.

మా బ్యాచ్‌లో నాకొక్కడికే పదోన్నతి

"నేను 2007లో ఎస్సైగా పోలీస్‌శాఖలో చేరాను. 2008 నవంబరులో నల్గొండ జిల్లా మోత్కూరు ఠాణాలో ప్రాక్టికల్ ట్రైనింగ్ పొందాను. అధికార దుర్వినియోగం వ్యవహారంలో అప్పటి ఎస్పీ రాజేశ్‌కుమార్ నాపై క్రమశిక్షణ చర్య తీసుకున్నారు. నల్గొండ ఎస్పీగా ప్రభాకర్‌రావు వచ్చాక.. సామాజిక సమీకరణలో భాగంగా బీబీనగర్ ఎస్సైగా అవకాశమిచ్చారు. అప్పటి నుంచి ఆయనతో సంబంధాలు పెరిగాయి. 2016లో ప్రభాకర్‌రావు ఇంటెలిజెన్స్‌లోకి వెళ్లాక ఆయన్ని కలిసి నేనూ అక్కడే చేరాను. మొదట్లో ఇంటెలిజెన్స్‌లో నాకు ఎలాంటి పని అప్పగించలేదు. తర్వాత ఎస్ఐబీలో పోస్టింగ్ ఇచ్చినా.. ఇంటెలిజెన్స్‌లోనే ప్రభాకర్‌రావు సూచించిన పనిచేసేవాడిని. సీనియారిటీ ప్రాతిపదికన 2017 డిసెంబరు 29న ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. ప్రభాకర్‌రావు ఐజీగా పదోన్నతి పొంది ఎస్ఐబీ చీఫ్ అయ్యాక నన్ను మళ్లీ ఎస్ఐబీలోకి తీసుకున్నారు. 2021లో నాకు డీఎస్పీగా ఆక్సిలరేటెడ్ పదోన్నతి కల్పించాలని ప్రభాకర్‌రావు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. కానీ, అది తిరస్కరణకు గురైంది. 2022 డిసెంబరులో ప్రభాకర్‌రావు మరోసారి ప్రతిపాదించడంతో నాకు డీఎస్పీగా పదోన్నతి లభించింది. మా బ్యాచ్ మొత్తంలో డీఎస్పీగా పదోన్నతి పొందింది నేనొక్కడినే" అని ప్రణీత్‌రావు పేర్కొన్నారు.

ఎస్ఐబీ కార్యాలయంలోని మొదటి అంతస్తులో ప్రభాకర్‌రావు ఛాంబర్ పక్కనే మాకు రెండు గదుల్ని కేటాయించారు. అంతకుముందెన్నడూ లేని స్పెషల్ ఆపరేషన్ టీం(ఎస్‌వోటీ) పేరుతో మమ్మల్ని పిలిచేవారు. హైదరాబాద్‌కు చెందిన కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ సమకూర్చిన టూల్స్‌తో రాజకీయ నేతల ప్రొఫైళ్లను రూపొందించడం.. భారాస ప్రత్యర్థులపై నిఘా ఉంచడం మా పని. 17 కంప్యూటర్లతోపాటు ఒక ల్యాప్‌టాప్, కొన్ని పెన్‌డ్రైవ్‌లు తీసుకున్నాం. మాకు ప్రత్యేక ఇంటర్నెట్ లీజ్‌డ్ లైన్ ఉండేది. ప్రత్యేక మెయిల్ ఐడీ, రిక్వెస్ట్ ఐడీల ద్వారా కాల్ డేటా రికార్డర్(సీడీఆర్), ఐఎంఈఐ, లొకేషన్ల సమాచార సేకరణకు అనుమతి పొందేవాళ్లం. 1000-1200 మంది ప్రొఫైళ్లు రూపొందించి.. వారి సంభాషణలను రహస్యంగా విన్నాం. నాకు ఎస్ఐబీ నుంచి అధికారికంగా మూడు ఫోన్ నంబర్లుండేవి. సొంతంగా మరో ఐదు నంబర్లు వినియోగించాను.

వాంగ్మూలంలో ప్రణీత్‌రావు

భుజంగరావు, తిరుపతన్నల బెయిల్‌పై విచారణ వాయిదా

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులైన భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్ల విచారణను నాంపల్లి కోర్టు జూన్ 3కి వాయిదా వేసింది. కేసు దర్యాప్తునకు సహకరిస్తున్నామని.. బెయిల్ మంజూరు చేయాలంటూ అదనపు ఎస్పీ భుజంగరావు, అదనపు డీసీపీ తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. వీటిపై కౌంటర్లు దాఖలు చేయాలని పంజాగుట్ట పోలీసులకు నోటీసులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో వీళ్లిద్దరూ ప్రైవేటు వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేయడంతో పాటు సాక్ష్యాలు ధ్వంసం చేయడంలో కీలకపాత్ర పోషించారని పోలీసులు వేర్వేరు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిందితులు గతంలో వేసిన బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేయగా తాజాగా మరోసారి పిటిషన్లు దాఖలు చేశారు.

ఇదే కేసులో మరో నిందితుడైన మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు తనకు ఇంటి నుంచి భోజనాన్ని అనుమతించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారించిన న్యాయస్థానం ఆయన కుమార్తె లేదా డ్రైవర్ భోజనం అందించేందుకు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం ఈయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

రాజీనామాకు సిద్ధపడ్డ టెస్కాబ్ ఛైర్మన్ కొండూరి

కరీంనగర్ పట్టణం: తెలంగాణ రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు(టెస్కాబ్) ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు తన పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డారు. కరీంనగర్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పాలకవర్గ సమావేశానికి హాజరైన ఆయన ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే'కు తెలిపారు. రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు పాలకవర్గానికి సంబంధించి ఆరు జిల్లాల ఛైర్మన్లు ఇటీవల భారాసను వీడి కాంగ్రెస్‌లో చేరారు. బ్యాంకు రాష్ట్ర ఉపాధ్యక్షుడితోపాటు పాటు ముగ్గురు సహకార జిల్లా అధ్యక్షులు మాత్రమే భారాసలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ బలం పెరగగా.. ఈ నెల 21న ఐదుగురు డైరెక్టర్లు సహకార శాఖ రిజిస్ట్రార్‌కు అవిశ్వాస నోటీసును అందజేశారు. ఈ మేరకు సహకార శాఖ.. జూన్ 10న టెస్కాబ్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానంపై బల నిరూపణ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అయితే, అంతకు ముందే రవీందర్‌రావు టెస్కాబ్ ఛైర్మన్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా మాత్రం సేవలు కొనసాగిస్తానని తెలిపారు.

ఈఎన్‌సీకి 'కాళేశ్వరం' సమగ్ర సమాచారం

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతలపై న్యాయ విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కోరిన రికార్డులు, వివరాలను సంబంధిత ఇంజినీర్లు సమర్పించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన డిజైన్లు, ఎలైన్‌మెంట్, టెండర్ ప్రక్రియ మొదలుకొని అనేక వివరాలను కమిషన్ కోరింది. పలు ప్రశ్నలు వేసి వాటికి సమాధానాలు ఇవ్వాలని ఇంజినీర్లను ఆదేశించింది. కమిషన్ అడిగిన పూర్తి వివరాలు అందజేయాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో రామగుండం ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు బుధవారం ఇంజినీర్-ఇన్-చీఫ్(ఈఎన్‌సీ) కార్యాలయంలో పూర్తి సమాచారాన్ని అందజేశారు. వివరాలన్నింటిని కమిషన్‌కు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు వచ్చే నెల రెండో వారంలో జస్టిస్ పీసీ ఘోష్ హైదరాబాద్‌కు రానున్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించనున్నట్లు తెలిసింది.

రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్

ఉగ్రవాదులకు సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్‌నంబర్ ఇచ్చానని గోషామహల్ ఎమ్మెల్యే వెల్లడి

అబిడ్స్(హైదరాబాద్): గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి. బుధవారం ఉదయం 9:19 గంటల నుంచి క్రమం తప్పకుండా తన ఫోన్‌కు గుర్తు తెలియనివ్యక్తులు బెదిరింపు కాల్స్ చేస్తూనే ఉన్నారని రాజాసింగ్ సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేశారు. చేసిన ప్రతిసారి ఒక్కో నంబర్ నుంచి కాల్స్ వస్తున్నాయని చెప్పారు. కొన్నిసార్లు వాయిస్ మెసేజ్ కూడా చేసి బెదిరిస్తున్నారన్నారు. వచ్చిన కాల్స్‌లో పాలస్తీనాకు చెందిన ఒక తీవ్రవాది ఫొటో, నంబరు స్పష్టంగా కనిపించిందని రాజాసింగ్ వెల్లడించారు. బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తి తనను ఇంకో నంబరు ఉందా? అని అడిగాడని, దానికి సమాధానంగా గూగుల్‌లో అన్వేషించి సీఎం రేవంత్‌రెడ్డి నంబర్‌ను ఇచ్చానని తన వీడియోలో పేర్కొన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో కూడా ఇలాంటి బెదిరింపు కాల్స్ చాలాసార్లు వచ్చాయని, పోలీసు ఉన్నతాధికారులు, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదన్నారు. ఒక ఎమ్మెల్యేకు బెదిరింపు కాల్స్ వస్తే అది ఎవరు చేస్తున్నారు, ఎందుకు చేస్తున్నారన్నది కూడా పోలీసులు తెలుసుకోలేకపోయారని ఆ శాఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, మళ్లీ బెదిరింపు కాల్స్ వస్తున్నందున సీఎం రేవంత్‌రెడ్డి నంబర్‌ను ఇచ్చానని, ఒకవేళ ఆ వ్యక్తులు ఆ నంబరకు బెదిరింపు కాల్స్ చేస్తే ప్రభుత్వం, పోలీసులు విచారణ జరిపిస్తారేమో అనే భావంతోనే సీఎం నంబర్ ఇచ్చానంటూ రాజాసింగ్ వెల్లడించారు.

సినీనటి హేమకు మరోసారి నోటీసులు

బెంగళూరు (శివాజీనగర): బెంగళూరు నగర శివారులోని జీఆర్ ఫాంహౌస్‌లో నిర్వహించిన రేవ్ పార్టీలో పాల్గొని మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలుగు సినీనటి హేమకు సీసీబీ పోలీసులు రెండోసారి నోటీసులు జారీ చేశారు. గత సోమవారం తమ ఎదుట విచారణకు హాజరుకావాలని పోలీసులు మొదటిసారి నోటీసులు ఇచ్చారు. తనకు జ్వరంగా ఉందని, విచారణకు హాజరయ్యేందుకు ఒక వారం సమయం కావాలని ఆమె కోరారు. దీంతో జూన్ 1న విచారణకు రావాలని బుధవారం మరో నోటీసును ఆమెకు పంపించారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరిట స్టిక్కర్ ఉన్న కారులో వచ్చిన వ్యక్తులకూ నోటీసులు జారీ చేస్తామని పోలీసులు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపే నైతిక అర్హత లేదు

సీనియర్ జర్నలిస్టు పాశంయాదగిరి

సోమాజిగూడ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపే నైతిక అర్హత లేదని సీనియర్ జర్నలిస్టు పాశంయాదగిరి అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వి రాజ్ యాదవ్ ఆధ్వర్యం లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల విషయంలో రేవంత్ వైఖరిని ఖండించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎందరో ఆత్మబలిదానాలు చేసుకున్నారని, తెలంగాణ కోసం నాటి కాంగ్రెస్ నేతలు ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్, చిన్నారెడ్డి తదితరులు పోరాడారని, కాని రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదన్నారు. తెలంగాణ బిల్లుపెట్టిన సోనియా గాంధీ, సుష్మా స్వరాజ్లు అంతేతమకు గౌరవం ఉందని, కాని రెండు కండ్ల సిద్ధాంతం పేరు చెప్పే నాయకుడికి సహచరుడినని చెప్పుకునే సీఎంకు ఆవిర్భావ వేడుకల విలువ తెలుసానని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సర్కారు తెలంగాణ కోసం పోరాడిన వారిని అవమానిస్తున్నారని, ద్రోహం చేసిన వారిని సన్మానిస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమకారులను కర్రలతో కొట్టిన నేటి ఖైరతాబాద్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, వందల ఎకరాల భూములను కబ్జా చేసిన రంజిత్ రెడ్డి, మైనంపల్లిలను తెచ్చిపెట్టుకోవడంతోనే రేవంత్ సర్కారు పనితీరు అర్థమైందన్నారు. తెలంగాణ స్థూపం కట్టిన ఎక్కా యాదగిరి, సికింద్రాబాద్లోని క్లాక్ టవర్ వద్ద అమరుల సూపం కట్టిన సింహా పరిస్థితి దారుణంగా ఉందని, అలాంటి వారిని సన్మానించుకోవాలన్నారు. అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతానికి ఆంధ్రా సంగీత దర్శకుడిని పెడుతున్నారని, ఉద్యమ ద్రోహులందరికీ టికెట్లు ఇచ్చారని, లోగోను మార్చేదుంటే చాకలి ఐలమ్మ బొమ్మ పెట్టాలని, ఓ కమిటీ వేయకుండా ఏకపక్ష నిర్ణయాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే ముందుకు వారిపై ఉన్న కేసులన్నింటినీ ఎత్తివేయాలని, అందుకు ఓ కమిటీ వేయాలన్నారు. జూన్ 2వ తేదీలోగా అది చేయకుంటే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించే బాధ్యతల నుంచి తప్పుకోవాలని, ఈ విషయాన్ని సోనియా గాంధీ దృష్టికి తీసుకువస్తానన్నారు. అమరుల కుటుంబాలకు న్యాయం జరుగకుండా ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ తీసుకుంటే ఆయనను సైతం విమర్శిస్తామన్నారు.

బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తుర్కపల్లి మండలంలో నూతన రోడ్డు పనులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. మండలంలోని గుజ్జవాణి కుంట తాండ,అలాగే, జంగారెడ్డి తాండ బీటీ రోడ్డు పనులను బుధవారం రోజు మధ్యాహ్నం పరిశీలించి వర్షాకాల నేపథ్యంలో రోడ్డు పనులను నాణ్యతతో,త్వరితగతిన పనులు పూర్తి చేయాలని గుత్తేదారి కి తెలిపారు. అదేవిధంగా జంగారెడ్డి తాండ లో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,ధూప్ సింగ్ నాయిక్,తాండ వాసులు,తదితరులు ఉన్నారు.

పేదలకు ఇవ్వమంటే ఇవ్వకుండా ప్రైవేట్ యూనివర్సిటీకి ఎలా ఇస్తారు

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మే 29) : గాజులరామరం డివిజన్ సర్వే నెంబర్ 354 లో, ఇతర సర్వే నంబర్లలో ఉన్న ఎకరాల భూమిని కే ఎల్ యూనివర్సిటీ కి కేటాయిస్తున్నారని పత్రికల్లో రావడం చూసి నేడు సీపీఐ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయంలో స్థానిక ఎమ్ ఆర్ ఓ లేకపోవడంతో ఇన్వార్డులో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ పేద ప్రజలు ఇండ్లు లేని వారికి 60 గజాల స్థలం ఇవ్వమంటే ప్రజల ను అరెస్టు చేయించే అధికారులు, కోట్లాది రూపాయల వ్యాపారం చేసే వారికి స్థలం కేటాయించడం దుర్మార్గమని అలాంటి నిర్ణయం తీసుకుంటే వెంటనే ఉపసంహరించుకోవాలని వినతిపత్రంలో తెలియచేసారు. ఒకవేళ అధికారులకు, ప్రభుత్వానికి, కబ్జాదారులకు డబ్బులు కావాలంటే ఇండ్లు లేనివారి దగ్గర వసూలు చేసి ఇస్తామని 60 గజాల స్థలం కేటాయించాలని కోరారు, లేనిపక్షంలో మరోసారి భూపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, శ్రీనివాస్, రాములు, శాఖ నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.

పేదప్రజల మరుగుదొడ్లు కూల్చడం అన్యాయం : ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ (మే 29): దుందిగల్లో 5 వ వార్డులో గత 30 సంవత్సరాల క్రితం కట్టిన మరుగుదొడ్లు అధికారులు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో కూల్చడం అన్యాయమని బుధవారం సీపీఐ నాయకులు కూల్చిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డ్రైనేజీ, రోడ్డు వేసినప్పుడు లేని ఇబ్బంది అధికారులు హడావిడిగా ఇరుకు రోడ్లని చెప్పి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేయ్యడం దారుణమని దీని వెనుకాల స్థానిక బి ఆర్ ఎస్ కౌన్సిలర్ ప్రోద్బలం ఉందని స్థానికులు చెపుదుతున్నారని అలా ఎలా కూల్చివేస్తారని స్థలాన్ని పరిశీలించిన అనంతరం మునిసిపల్ కమిషనర్ని కలిశారు. కమిషనర్ మాట్లాడుతూ స్థానికులే మాట్లాడి కూల్చివేసుకున్నారని మాకు సంబంధం లేదు అనే విదంగా మాట్లాడారని, సీపీఐ నాయకులు అదే వీధిలో ఇంకా ఇరుకుగా ఉన్న రోడ్ల పై మాత్రం ఉన్న నిర్మాణాలను కూల్చివేయలేదని ప్రశ్నించారు. వెంటనే వారికి న్యాయం చెయ్యాలని లేకపోతే బాద్యుల పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, మునిసిపల్ అధ్యక్షుడు రాములు, సీపీఐ నాయకులు ప్రభాకర్, శాఖ కార్యదర్శి భిక్షపతి పాల్గొన్నారు.

తిరుమలగిరి రహదారిపై ట్రాఫిక్ జామ్లో ఇరుక్కున్న అంబులెన్స్

కంటోన్మెంట్, మే 29 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ నుండి తిరుమలగిరి లాల్ బజార్ వరకు ట్రాఫిక్ భారీగా స్తంభించింది నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి తిరుమలగిరి సిగ్నల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో లేకపోవడంతో ఈ సమస్య వచ్చిందని ప్రయాణికులు వాపోతున్నారు.

తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలు వెంటనే జరిపించాలని చైర్మన్,సెక్రటరీలను వినతి

- న్యాయవాది జిల్లా రమణారావు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నిక కాలపరిమితి ముగిసినందున వెంటనే ఎన్నికలు జరపాలని రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది జిల్లా రమణారావు బార్ కౌన్సిల్ చైర్మన్,సెక్రటరీలను కోరారు.ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలు 2018 జూన్ 29న జరిగాయని, ఎన్నికలు జరిగి, ముగిసిన కాలపరిమితితో పాటు ఆరు నెలల అదనపు గడువుతో పాటు మరో ఐదు నెలలు పూర్తవుతున్న ద్రుష్ట్యా వెంటనే ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయాలని జిల్లా రమణారావు కోరారు.వారు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్షన్ 4 అడ్వకేట్ యాక్ట్ 1961 ప్రకారం ఏర్పడింది.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బాడీ ,బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లీగల్ ప్రాక్టీస్ ను,లీగల్ ఎడ్యుకేషన్ ను నియంత్రిస్తూ ఇండియాలో అన్ని స్టేట్ బార్ కౌన్సిల్స్ లో జరిగే లీగల్ విషయాల గురించి పని చేస్తుంది. బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్రంలో 99 బార్ అసోషియేషన్ లు ఉన్నాయి. సుమారు 50 వేల మంది న్యాయవాదులు తెలంగాణ రాష్ట్రం బార్ కౌన్సిల్ లో రిజిస్టర్ చేసుకొని ఉన్నారు.

మన పక్క రాష్ట్రం అయిన ఆంధ్రప్రదశ్ లోని సుమారు104 బార్ అససియేషన్ లు ఉన్నాయి.బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రేదేశ్ లో రిజిస్టర్ చేసుకున్న న్యాయవాదులు సుమారు 61 వేల మంది ఉన్నారు. మిగతా రాష్ట్రాలలో కూడా న్యాయవాదులు బార్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకున్నారు.వెరసి మార్చ్ 2023 నాటికి బార్ కౌన్సల్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం సుమారు 15 లక్షల మంది న్యాయవాదులు రిజిస్టర్ చేసుకొని ఉన్నారు.కొత్తగా వచ్చే న్యాయవాదులు పాత వాళ్ళు రిటైర్ అవుతున్నారు.

కొంతమంది ప్రొఫెషన్ ను వదులుతున్నారు.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూల్స్ అండ్ రేగులేషన్స్ పాటిస్తూ స్టేట్ బార్ కౌన్సిల్ కూడా పాటింపచేస్తుంది.అందులో భాగంగా స్టేట్ బార్ కౌన్సిల్ ఎలెక్షన్ నిర్వహణను నియంత్రిస్తుంది.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎలక్షన్ 2018 జూన్ 29న జరిగింది.

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అన్ని బార్ కౌన్సిల్స్ కు ఇచ్చిన విధంగా తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ కి కూడా ఇచ్చిన సమయంలో తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ ఎలక్షన్ నిర్వహించలేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కు ఎలక్షన్ జరిగి కూడా 5 సంవత్సరాల కాలపరిమితి దాటినా స్టేట్ బార్ కౌన్సల్ కు ఎలక్షన్ నిర్వహించకలేకపోవడానికి కారణాన్ని లిఖిత పూర్వకంగా వివరిస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు తెలుపుతూ 6 నెలల అదనపు కాలాన్ని కోరవచ్చు కానీ తేదీ 2018 జూన్ 29 నుండి 2024 మే 28 వరకు 5 సంవత్సరాల 11 నెలలు కావస్తోంది.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇచ్చిన అదనపు కాలపరిమితో ఐదు 5 సంవత్సరాల 6 నెలలు అయ్యింది.(సెక్షన్ 8,అడ్వకేట్ యాక్ట్ ప్రకారం) కానీ ఎలక్షన్ నిర్వహణ గడువు దాటి 5 సంవత్సరాల 11 నెలలు కావస్తున్నా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎలక్షన్ నోటిఫికేషన్ ఇవ్వకుండా జాప్యం చేయడం వలన అడ్వకేట్ వెల్ఫేర్ కార్యక్రమాలు కుంటుపడే అవకాశం ఉందన్నారు.కొత్త అడ్వకేట్స్ అవకాశాలను కోల్పోతున్నారు కాబట్టి బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్మన్, సెక్రటరీ మెంబర్స్ వెంటనే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎలక్షన్ నోటిఫికేషన్ ను ప్రకటించాలని జిల్లా రమణారావు కోరారు.

విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు.. పట్టించుకోని అధికారులు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు

రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా దోపిడీ చేస్తున్నాయని,ఫీజుల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు.బుధవారం నాడు నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఉప్పల్, భరత్ నగర్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చిన్న అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను అంగడి సరుకుగా మార్చరని పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు,ట్యూషన్ ఫీజు,హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజులంటు లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, తెలంగాణ లో కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ,ఇతర విద్యాసంస్థలకి విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడం ద్వారా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా విద్యా వ్యాపారం చేస్తున్నారని, ఒకే కళాశాల అనుమతి పేరు మీద పదుల సంఖ్యలో కళాశాలలు నడుపుతున్నారని,ఇప్పటికే ఇంటర్ బోర్డు విద్యార్థులకు సెలవులు ప్రకటించినప్పటికీ,వారి ఆదేశాలను తుంగలో తొక్కుతూ కార్పోరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు పూర్తిగా వారి కబంధ హస్తాల్లో చిక్కుకొని వారు చేస్తున్న ఆగడాలకు మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం పటిష్ఠంగా అమలు చేయకుండా గత ప్రభుత్వం కాలయాపన చేయడం జరిగిందని, పాఠశాల విద్య ఫీజుల నియంత్రణపై తిరుపతి రావు కమిటీ వేసి దాని విషయాలు బహిర్గతం చేయలేదన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థని పూర్తి ప్రక్షాళన చేసి,ఫీజుల నియంత్రణపై, కార్పోరేట్ విద్యాసంస్థల ఆగడాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్,జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్,ఆఫీస్ బేరర్లు అరవింద్, సాయి,నరేష్,ఉప్పల్ మండల అధ్యక్ష, కార్యదర్శి విద్యా సాగర్, వినయ్,నాయకులు వినయ్,శివ , బన్నీ,భరత్,కర్ణాకర్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ భగాయత్ లోని సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా

ఉప్పల్ ఎమ్మెల్యే బందారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ భగాయత్ లో సమస్యలపై ఎమ్మెల్యే బందారి లక్ష్మా రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ భగాయత్ లో ఉన్న సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే బందారి లక్ష్మా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ భగాయత్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బందారి లక్ష్మారెడ్డికి భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు తెలియజేశారు. జిహెచ్ఎంసి వారు హెచ్ఎండిఏ లేఔట్ లో ప్రాపర్టీ టాక్స్ వసూలు చేస్తూ కనీసం రోడ్లు,పరిసర ప్రాంతాలు శుభ్రపరిచే పరిస్థితి లేదని, లేఅవుట్ మొత్తం చెత్తతో నిండిపోయిందన్నారు.లేఔట్ లో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ డ్రైనేజ్ అవుట్ లెట్ కనెక్షన్ లేకపోవడంతో ఎక్కడకక్కడ మ్యాన్ హెూల్స్ పొంగిపొర్లుతున్నాయని, లేఔట్ లో ఏ రోడ్ లో చూసిన స్ట్రీట్ లైట్స్ వెలిగే పరిస్థితి లేదని, రాత్రిపూట ఇళ్లల్లో దొంగలు పడటం అదేవిధంగా రోడ్లపై అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న పట్టించుకోని పరిస్థితి లేదన్నారు.

వర్షాలు పడుతున్నప్పుడు స్ట్రామ్ వాటర్ 80 ఫీట్ల రోడ్లపై పొంగి పొర్లుతున్నాయని, భగాయితులో నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టేవారికి ఉప్పల్ బాగాయత్తు పేరుతో ఇవ్వకుండా వేరే కాలనీ పేర్లతో ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. భగాయత్తులోని పలు సమస్యలపై ఎమ్మెల్యే బందారు లక్ష్మారెడ్డి స్పందిస్తూ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి,కమిటీ సభ్యులు గోనె అర్జున్ రెడ్డి, ఒక్కంటి శ్రీనివాసరావు,బంగ్లా శ్రీనివాస్ రెడ్డి,పిల్లి నాగరాజు, నవీన్, సురేందర్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి,శోభ, రవళి, తదితరులు పాల్గొన్నారు.

ధనం కన్న స్నేహ భావం మిన్న.. బాల్య మిత్రుల స్నేహం మరువలేనిది

ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని గోశాల లో1990-91వ సంవత్సరం పదవ తరగతి యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదే పాఠశాలలో చదువుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారి తోటి మిత్రులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే గా ప్రభుత్వవిప్ గా నియామకం కావడం తో వారి తోటి మిత్రులు ఘనంగా సన్మానించి 500వందల నోటు బుక్స్ అందజేశారు.

అనారోగ్య నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, మే 29(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజా గూడ హరిజన బస్తికి చెందిన దినాకర్ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.2, లక్షల 30వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను బాధిత కుటుంబానికి కార్పొరేటర్లు రోజాదేవి రంగరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్గాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధినిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్, హరినాథ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య నుండే పాఠ్యప్రణాళికలో సంస్కృతం ఉండాలి

ప్రొఫెసర్ నీలకంఠం

సికింద్రాబాద్, మే 29(వాయిస్ టుడే ప్రతినిధి): ప్రాథమిక విద్య నుంచే పాఠ్యప్రణాళికలో సంస్కృతం ఉండాలని సంస్కృత అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ నీలకంఠం అన్నారు. ఉత్తర భారతంలో అన్ని రాష్ట్రాలలో ప్రాథమిక విద్య నుంచే సంస్కృతం అన్ని పాఠశాలల్లో ఉందని గుర్తు చేశారు. మన రాష్ట్రంలోనూ దీనిని అమలు చేయాలని కోరారు. అకాడమీ తరపున రెండేళ్లుగా నడుపుతున్న 'సంస్కృతం ద్వారా ఆయుర్వేదం' అనే డిప్లొమా తరగతుల ముగింపు కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నీలకంఠం మాట్లాడుతూ కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం అనుసంధానంతో రెండేళ్లుగా నడుపుతున్న ఈ కోర్సుకు విశేష స్పందన లభించిందని చెప్పారు. ఈ ఏడాది సుమారు రెండు వందల మంది కోర్సులో చేరారన్నారు. భారతీయ వైద్యవిధానమంతా సంస్కృతంలోనే ఉన్నదని, భారతీయ జీవన విధానాన్ని తెలిపే సరళ సంస్కృతం విద్యార్థులకు బాల్యం నుంచే నేర్పిస్తే దేశం వ్యాధి రహితంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఆయుర్వేదంలో ప్రసిద్ధులైన డాక్టర్ సింహాద్రి, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ సురేఖ, డాక్టర్ రాజ్యలక్ష్మి అతిథులుగా పాల్గొని సంస్కృతానికి ఆయుర్వేదానికి భారతీయసంప్రదాయానికి గల వైశిష్ట్యాన్ని వివరించారు. పరీక్షలేవీ లేకుండానే వ్యాధి లక్షణాలు తెలుసుకునే శక్తి భారతీయ ఆయుర్వేద శాస్త్రానికి ఉందని తెలిపారు. సంస్కృత భాషను అనుసంధానం చేస్తూ ఆయుర్వేదం తరగతులు నిర్వహించే ఆలోచన ప్రశంసనీయమైనదని అన్నారు. ఓయూలో ఔషధమొక్కల వనాన్ని ఏర్పాటు చేసే విధంగా విశ్వవిద్యాలయ అధికారులను కోరాలని సభలో పాల్గొన్న ఆయుర్వేద వైద్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఓయూ సంస్కృతం విభాగం హెడ్ ప్రొఫెసర్ విద్యానంద ఆర్య, కోర్సు కన్వీనర్ డాక్టర్ సంతోష్కుమార్ జోషి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలి

సాగబోయిన పాపారావు

సికింద్రాబాద్, మే 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆదివాసి విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం (ఎ.ఎస్.యూ) రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏ.ఎస్.యూ ఆధ్వర్యంలో బుధవారం గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ అడిక్మెట్ లోని బాలికల హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, నూతన భవన నిర్మాణం చేపట్టాలన్నారు. నగరంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఆదివాసి నిరుద్యోగ యువతకు వసతి కల్పించి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశామన్నారు. ఈ విషయంపై రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క తో చర్చించినట్లు కూడా చెప్పారు. సీతక్క వెంటనే అధికారులకు ఫోన్ చేసి అడిక్మెట్ బాలికల హాస్టల్ లో నిరుపయోగంగా ఉన్న 250 గజాలు స్థలంలో నూతన భవన నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారని తెలిపారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ నగరంలో ఉంటున్న ఆదివాసి నిరుద్యోగ యువతకు స్టడీ సర్కిల్ ఏర్పాటుకు బంజారా హిల్స్ లోని కొమరం భీమ్ భవన్ కేటాయించాలని అధికారులకు సీతక్క ఆదేశించిందని తెలిపారు. అధికారులు త్వరగా స్పందించి,సమస్యల పరిష్కానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి వెంకట్, సహాయ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సారు.. ఎమ్మెల్యే గారు.. ఉప్పల్ నల్లచెరువు గుర్రపుడెక్కతో పచ్చగా కళకళలాడుతోంది.. మరమ్మత్తులు ఎప్పుడు చేయిస్తారు....?

వర్షాకాలం వచ్చింది అధికారులు.. పాలకుడి ప్రణాళిక ఏమైంది...?

వేసవికాలంలో చేయించాల్సిన పనులు వర్షాకాలంలో చేస్తే ఎలా...? కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్న అధికారులు.. ప్రజా నాయకులు..?

మీరు గెలిచి ఐదు నెలలు దాటుతుంది.. ప్రజా సమస్యలు ఏమి పరిష్కరించారని.. ప్రజల ఆవేదనలు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- వర్షాకాలం వచ్చినప్పటికిని ఉప్పల్ నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలలో గల చెరువు,కుంటల మరమ్మత్తులు నేటికి నోచుకోలేదు. స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, సంబందిత మున్సిపల్ కమిషనర్,ఈఈ లతో నేటి వరకు ఎలాంటి సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. ఈనెల 25న రోహిణీ కార్తే ప్రారంభమై వర్షాకాలం వచ్చినప్పటికిని" ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా" కనీసం ఉప్పల్ నల్లచెరువు, రామంతాపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువు మరమ్మత్తులు చేపట్టకపోవడం, చెరువులో గల గుర్రపు డెక్క తీయకపోవడంతో నల్లచెరువు నిండా గొర్రెపు డెక్కతో పచ్చగా కళకళలాడుతున్నా, సంబంధిత అధికారులకు కానీ, స్థానిక ఎమ్మెల్యే కానీ, కనిపించకపోవడం, ఇటువైపు చూడకపోవడం శోచనీయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ అంటేనే..అసలే దోమలు విపరీతంగా ఉంటాయని ప్రజలు భయాందోళన గురవుతున్నారు. వర్షాకాలం వచ్చింది.. చెరువులు మరమ్మత్తులు మురికి కాలువల శుభ్రం చేసి,గుర్రపు డెక్కను తొలగించుదామన్న సోయి సంబంధిత అధికారులకు,పాలక పక్ష నేతలకు తెలియకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా చెరువులలో గుర్రపుడేక్క విపరీతంగా ఉండడంతో దోమలు సైర్య విహారం చేయడంతో ప్రజలు పలు రోగాల బారిన పడుతున్నారు. వర్షాలు వచ్చాయంటే రామంతపూర్ పెద్ద చెరువు,చిన్న చెరువు కింద, చెరువు పై భాగంలో గల ఇళ్లల్లోకి నీళ్లు రావడం గత మూడు సంవత్సరాలుగా తెలిసిన విషయమే. గతంలో ఉప్పల్ నల్లచెరువు కట్ట సైతం తెగిపోయి, ఇబ్బందులకు గురయిన సంఘటనలు కోకొల్లలు. గతంలో చెరువు కట్ట తెగి వాహన రాకపోకలకు ఇబ్బందులు అయినా విషయము విధితమే. కానీ సంబంధిత అధికారులు వర్షాకాలం రాకముందే ముందస్తుగా చెరువుకుంటల మరమ్మత్తులు, చేయిస్తామని ధ్యాస లేకపోవడం బాధాకరమని ప్రజలు అంటున్న మాటలివి. గత మూడు రోజులుగా తూతుంబాలుగా నల్ల చెరువు కట్టలోని గుర్రపుడెక్కను తీసేందుకు శ్రీకారం చుట్టినట్టు తెలిసింది. ఒక్క మిషన్తో కనీసం నయా పైసా పని కూడా కాలేదని ప్రజలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొన్నాళ్లుగా ఎండాకాలంలో సంబంధిత అధికారులు ఏం చేశారని, ఎమ్మెల్యేగా ఎన్నికై ఐదు నెలలు దాటుతున్న సంబంధిత స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చెరువుకుంటల మరమ్మత్తులపై ప్రణాళిక సిద్ధం చేయకపోవడం, బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికిని యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాల్సిన చెరువుకుంటల మరమ్మత్తులు, తాగునీటి సమస్య, విద్య, వైద్యం, అందించాల్సిన బాధ్యత సంబంధిత పాలకుడి పై ఉంటుందని, కనీసం ఇలాంటి ప్రజలకు అవసరం వచ్చే పనులను చేపట్టకపోవడంతో ప్రజల నుండి పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే కాకుండా చెరువు కుంటలు కబ్జాలకు గురవుతున్న సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఉప్పల్,రామంతపూర్ పరిసర ప్రాంతంలోనే చెరువుకుంటలు మరమ్మత్తులు కాలేదంటే ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నో చెరువులు ఉన్నాయని, వాటి మరమ్మత్తులు కూడా నేటి వరకు నోచుకోకపోవడంతో రానున్న వర్షాకాలంలో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఎమ్మెల్యే స్థానిక ఉన్నతాధికారులు చొరవ చూపి యుద్ధ ప్రాతిపదికన చెరుకుంటల మరమ్మత్తులు వెంటనే చేయించి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

కొసమెరుపు... ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా నాయకులు ప్రజా సమస్యలను పరిష్కరించాలి కానీ ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీని వెంటనే మూసీవేయాలి

హిమాయత్ నగర్, మే 29 (వాయిస్ టుడే) హుజూర్ నగర్ నియోజకవర్గంలో పాలకీడు మండలం మహంకాళి గూడెం గ్రామంలో గ్రామ శివారులోని ఫారెస్టులో ఏమాత్రం అనుమతులు లేకుండా నడుపుతున్న డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీని వెంటనే మూసీవేయాలని ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర డిమాండ్ చేశారు. హైదరాబాద్ హైదర్గూడ ఎన్ఎస్ఎస్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం న్యాయస్థానాలను , కాలుష్య నియంత్రణ మండలి, జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘన చేస్తుందని ఆరోపించారు. గత పాలకుల అండతో అధికారులు పూర్తిగా అవినీతిపరులకు వత్తాసు పలుకుతూ పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతున్న పసుపులేటి సురేష్ ని చంపడానికి అనేక రకాల కుట్రలు పన్నారని ఆరోపించారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణ కోసం ముందు వరుసలో ఉంటానని అందుకోసం ప్రకృతికి నా పరిపాలన సహకరిస్తుందని అనేక సందర్భాలలో ప్రకటించారని గుర్తు చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసి ఇప్పటివరకు డెక్కన్ సిమెంట్ సంస్థ చేసిన దోపిడీ, అక్రమాలు అన్యాయాల మీద సమగ్ర విచారణ జరిపించాలన్నారు. వేల కోట్ల రూపాయలు సంపాదిస్తూ పర్యావరణ ఉద్యమకారులను చంపేయాలని చూస్తున్నారన్నారు. ఈ అవినీతికి సహకరించిన అధిరులను అరెస్టు చేసి, వారి ఆస్తులు జప్తు చేయాలన్నారు.

అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

జమ్మికుంట మే 29(వాయిస్ టుడే) : హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో వివిధ సంస్కృతి కార్యక్రమాలు స్థానిక కౌన్సిలర్ స్థాయిని రమ ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి వరకు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.అంజలి డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్యము, శివ కేశవ భక్త మండలచే కోలాటాలు ,కూన మల్లేష్ గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం, సాయిని రవి, అయితే మహేష్, అయితే శ్రీధర్ల ఆధ్వర్యంలో స్వాములకు అల్పార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు ఆకుల రాజేందర్, శ్రీపతి నరేష్, పిట్లల రమేష్, పూదరి శివ, ఆకుల మహేందర్, ఆవుల తిరుపతి, కొల్లూరు కుమార్, హేమంత్, సాత్విక్, వీరు, రవీందర్ కౌన్సిలర్ దిడ్డి రాము, అయ్యప్ప సేవ సమితి అధ్యక్షులు సిరిమల్లె జయేందర్, మామిడాల మనోహర్, పింగిలి శ్రీరామ్ రెడ్డి, కైలాస కోటి మహేందర్ మరియు అనేక మంది స్వాములు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ అందేశ్రీ పాటకు ఆంధ్ర సంగీత దర్శకుడు యం యం కీరవాణి ఎందుకు?

- నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట మే 29(వాయిస్ టుడే): నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అందెశ్రీ రాసినటువంటి

'జయ జయహే తెలంగాణ
జననీ జయకేతనం కోటి గొంతికలు ఒక్కరైన చేతనం'

తరతరాల చరితగల తల్లిని రా జనం, అనే పాటను రాష్ట్రీయ గేయంగా ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తూ రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళకారులు, నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న ఉన్నందున ఆ రోజు ప్రభుత్వ అధికారికంగా ప్రారంభించినచడానికి అందే శ్రీ రాసిన పాటకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆస్కార్ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు ఎమ్ ఎమ్ కిర వాణి సంగీతం అందించడం భావ్యం కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో అందే శ్రీ రాసిన పాటను నాలుగు కోట్ల ప్రజలు పాడుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమానికి ఎన్నో పాటలకు పురుడు పోసినటువంటి గొప్ప గొప్ప సంగీత దర్శకులు ఉండగా వారికి అవకాశం ఇవ్వకుండా ఎం ఎం కీరవానికి అవకాశం ఇవ్వడాన్ని తప్పుపట్టారు. ఇటీవల ఆ పాటకు యం యం కీరవాణి సంగీతం అందిస్తున్నారు అని తెలిసి ఆ పాట గేయ రచయత అందే శ్రీ కి ప్రేమ్ రాజ్ ఫోన్ మాట్లాడగా అందే శ్రీ ఆయన మాటల్లో అహంకారం తెలంగాణ రాష్ట్రంలో ఎం ఎం కీరవాణి మించిన సంగీత దర్శకుడు ఉన్నాడని ఆవేశ అహంపూరిత వాక్యాలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంగీత దర్శకులను అవమానించేలా వివాదాస్పద వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షేమాపన చెప్పాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సినీ రంగంలో అనేక పాటులకు సంగీతాన్ని అందించిన సురేష్ బొబ్బిలా, బీస్, వందేమాతరం శ్రీనివాస్, మిట్టపల్లి సురేందర్ లాంటి ఎందరో గొప్ప గొప్ప సంగీత దర్శకులు ఉండగా ఆంధ్రప్రదేశ్కు చెందిన యం యం కీర వాణి సంగీతం అందించడం భావ్యం కాదని, తెలంగాణ రాష్ట్రం అనేది ఆత్మగౌరవ నినాదాలు నిదర్శనని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రములో ఉన్న కవి గాయని గాయకులు మేధావులు సంగీత దర్శకులు ఐక్యంగా పోరాడి ఆ పాటకు స్థానికులు సంగీతాన్ని అందిస్తూ, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతు వారికి అవకాశం ఇవ్వాలని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

జమ్మికుంటలో ఘనంగా కత్తి సూరి జన్మదిన వేడుకలు

వీణవంక మే 29(వాయిస్ టుడే): వీణవంక మండలం లోని కొండపాక గ్రామానికి చెందిన కత్తి సూరి జూనియర్ ఆర్టిస్ట్ అతని జన్మదినం సందర్భంగా జమ్మికుంటలో శివ ఏజెన్సీ దుకాణం వద్ద ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని తన మిత్రబృందం సంతోషం వ్యక్తం చేస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎల్కపల్లి శివ (లారెన్స్ పవనిజం), సమాజ సేవకులు అంబాల రాజేష్, జీడి తిరుపతి, కాసు శ్రీనివాస్, ఇదినూరి కుమార్, కనివేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను ఆదర్శంగా తీర్చిదిద్దండి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మే 29(వాయిస్ టుడే)సీడీపీవోలు, సూపర్వైజర్లు అత్యుత్తమ సేవలందిస్తూ అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. బుధవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో జిల్లాలోని సీడీపీవోలు, ఏసీడీపీలు, సూపర్వైజర్లు, ఎంపిక చేసిన అంగన్వాడీ టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బందికి ప్రీస్కూల్ (ఎన్సిఎఫ్ఎఫ్ఎస్) పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడు తూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిన్నారులకు ఆటపాటలతో నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. టీచర్లు తల్లులతో తరచూ మాట్లాడుతూ చిన్నారుల యోగా క్షేమాలు తెలుసుకోవాలని, తద్వారా అంగన్వాడి కేంద్రాలపై మంచి అభిప్రాయం కలుగుతుందని పేర్కొన్నారు. సీడీపీఓలు సూపర్వైజర్లు పనితీరు మరింత మెరుగుపరచుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల నిర్వహణపైనే దృష్టి సారించాలని, బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. చిన్నారులు, గర్భిణీలు, కిశోర బాలికల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయాలని తెలిపారు. చిన్నారుల హాజరు శాతాన్ని పెంచేందుకు కష్టపడి పని చేయాలని సూచించారు. అంగన్వాడీల పనితీరు బాగుంటేనే ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చదివేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారని చెప్పారు. అంగన్వాడీల్లో విద్య పూర్తికాగానే చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా టీచర్లు చొరవ చూపాలని సూచించారు. ఒక పద్ధతి ప్రకారం విధులు నిర్వర్తిస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఇంటింటా కుటుంబ సర్వేను తప్పుడు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. తద్వారా చిన్నారులు, గర్భిణీల వివరాలు తెలుస్తాయని తెలిపారు. గర్భిణీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంచి వైద్యం అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. అన్నింటికీ ఈ డాటా సరిపోతుందని చెప్పారు. అంగన్వాడీల్లో బడిబాట కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులతో మాట్లాడి చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలని సూచించారు. వారం, వారం సీడీపీ వోలు అంగన్వాడీ టీచర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పనితీరును తెలుసుకోవాలని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీల్లో హాజరు శాతం పెరిగేలా జిల్లా సమైక్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని 201 అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ఏదైనా అవసరం ఉంటే పరిశీలించి చెప్పాలని సిబ్బందిని ఆదేశించారు. పక్కాగా వివరాలు చెబితే నిధులు మంజూరు చేస్తానని వెల్లడించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా అంగన్వాడీలను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగిస్తూ చిన్నారులకు మంచి విద్యను అందించాలని సూచించారు. చిన్నారులకు గర్భిణీలకు పోషకాహారం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. టీచర్లు, ఆయాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని పేర్కొన్నారు. అంగన్వాడీల బలోపేతంతోనే మంచి ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ సూచించారు. పలు అంశాలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడిపిఓలు సవిత, తిరుమల, సౌందర్య, లక్ష్మణ్ దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ పీ జయశ్రీ, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ నాగరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు సకాలంలో పూర్తి చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రభుత్వ పాఠశాలల్లో పనుల పరిశీలన

వాయిస్ టుడే ప్రతినిధి మే 29 రాజన్న సిరిసిల్ల జిల్లా: అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి, నేరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ముస్తాబాద్ మండలం పోత్గల్, చీకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద విద్యుత్ పరికరాలు, తాగునీటి వసతి ఏర్పాటు, మరుగుదొడ్ల కు మరమ్మత్తు ఇతర పనులు కొనసాగుతుండగా, కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి బుధవారం పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

గడువులోగా యూనిఫామ్స్ అందించాలి

గడువులోగా యూనిఫామ్స్ అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని భాగ్యలక్ష్మి మహిళ శక్తి టైలరింగ్ సెంటర్, ముస్తాబాద్ మండలం గూడెంలోని శ్రీ వీరాంజనేయ మహిళ శక్తి టైలరింగ్ సెంటర్ లలో స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ కుడుతుండగా కలెక్టర్, అదనపు కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న మహిళలతో మాట్లాడారు. రోజు ఎన్ని కుడుతారని, ఎన్ని రోజులు ఉపాధి దొరుకుతుంది? మిగితా రోజుల్లో ఏమి చేస్తారో అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్స్ త్వరితగతిన కుట్టి ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 41, 680 యూనిఫామ్స్ కుట్టడం లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 20, 314 పూర్తి అయ్యాయి. మొత్తం జిల్లాలో 38 మహిళ సమాఖ్యాల పరిధిలోని 536 మంది మహిళలకు ఉపాధి లభిస్తుంది. ఇక్కడ డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ రమేష్ కుమార్, ఆర్అండ్ బీ డీఈ నాగరాజు, డీపీఎం సుధారాణి, ఆయా మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈఓలు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అనారోగ్యంతో చనిపోయిన వ్యక్తి..

స్వగ్రామానికి తీసుకెళ్ళేందుకుఅంబులెన్స్ మాట్లాడిన కుమారులు

మార్గ మధ్యలో పెట్రోల్ బంకు వద్ద అంబులెన్స్ ఆపి పెట్రోల్ పోస్తేనే వెళ్తానని చెప్పిన వైనం.

చేసేదేమీ లేక వేరే అంబులెన్స్ డెడ్ బాడీని స్వగ్రామానికి తరలించిన కుమారులు.

మార్గమధ్యంలో ఆపి పెట్రోల్ కోసం ఇబ్బంది చేసిన అంబులెన్స్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

వాయిస్ టుడే న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా మే 29: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన కోడిమోజు పోషయ్య 55 సంవత్సరాలు పోశయ్య కుటుంబ సభ్యులు ముస్తాబాద్ లో ఓ ప్రైవేట్ దవాఖాన లో వారం రోజుల క్రితం చేర్పించగా వైద్యులు బుధవారం రోజునా చనిపోయాడు అని నిర్ధారించారు. కుటుంబ సభ్యులు దవఖానకు బయట ఉన్న ఓ అంబులెన్స్ ని సంప్రదించగా పేషెంట్ డెడ్ బాడీని స్వగ్రామమైన సింగారం గ్రామానికి తీసుకువెళ్లాలని కోరగా ఆ అంబులెన్స్ డ్రైవర్ పేషంట్ డెడ్ బాడీని అంబులెన్స్ లో తీసుకొని మార్గ మధ్యలో ఉన్న పెట్రోల్ పంపులో ఆపి మీరు పెట్రోల్ పొపిస్తేనే ముందుకెళ్తాను. లేకపోతే లేదు అని అంబులెన్స్ డ్రైవర్ నికచ్చితంగా అనడంతో మనస్థాపానికి గురైన పేషెంట్ కుమారులు ఆ అంబులెన్స్ ను డ్రైవర్ ను వద్దు అనుకొని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వేరే అంబులెన్స్ ని తెప్పించుకొని అట్టి డెడ్ బాడీనీ ముస్తాబాద్ పెట్రోల్ పంపు నుండి స్వగ్రామమైన సింగారం గ్రామానికి తీసుకెళ్లడం జరిగింది. కావున ఇట్టి అంబులెన్స్ వాహన నెంబర్ ను, డ్రైవర్ లైసెన్స్ రద్దు చేయాలని అంబులెన్స్ ఎమర్జెన్సీ విధానంలో ఉపయోగించాడము అపాకారంగా ఉన్నది కాబట్టి దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఏమున్నా రద్దు చేసి ఈ వాహనాన్ని అంబులెన్స్ విధానంలో రద్దు చేయాలనీ పేషంటు బంధువులు కుటుంబ సభ్యులు తదితరులు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితి మరొకరికి రాకుండా ఉండాలంటే అట్టి అంబులెన్స్ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలి

పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి

తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి మే 29 సిరిసిల్ల జిల్లా : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం స్థానిక కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో (జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో) ఘనంగా నిర్వహించారు.టీపీటీఎఫ్ బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు ..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యను బలోపేతం చేయాలని,పేదవాడికి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు..

ఆగిపోయిన బదిలీలు పదోన్నతులను పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు నిర్వహించాలని,వెంటనే అన్ని పాఠశాలల్లో ఖాళీలు లేకుండా వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి దుమాల రమానాథ్ రెడ్డి మాట్లాడుతూ తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించినప్పుడే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించగలమని అందువల్ల తప్పనిసరిగా తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు .గత కొన్ని సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికులు లేక పాఠశాలలు దుర్గంధ భరితంగా తయారయ్యాయని అన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ ఉమా బాలచందర్ రాజు , రాష్ట్ర కౌన్సిలర్ పూరెల్ల రవీందర్, జిల్లా కమిటీ బాధ్యులు మల్లారపు పురుషోత్తం, సత్తు రవీందర్, విక్కుర్తి అంజయ్య, సూర భాస్కర్, మండల బాధ్యులు మైలారం తిరుపతి, బొజ్జ కృష్ణ, రామచంద్రం, బండి ఉపేందర్, లక్ష్మీనారాయణ, బచ్చు అశోక్, మధుసూదన్, కొండ వెంకటేశం, సిద్దంశెట్టి శ్రీనివాస్, బాలచందర్ రాజు, రమేష్ రెడ్డి, ఎనగందుల శంకర్, జగిత్యాల శ్రీనివాస్, చకినాల భాస్కర్, బాలగౌడ్, రాంప్రసాద్,సుభాష్ రెడ్డి, సుల్తాన్ శ్రీనివాస్, నజీర్ , జ్ఞానోభ తదితరులు పాల్గొన్నారు.



మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా ఉడుతల వెంకన్న

ఇల్లంతకుంట, మే 29(వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గా ఇల్లంతకుంట మండలం వెలిజిపూర్ గ్రామానికి చెందిన ఉడుతల వెంకన్న ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల ఆడ్ హాక్ కమిటీ అధ్యక్షులు అగ్గి రాములు తెలిపారు.అట్టి నియామక పత్రం ను రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షులు బొప్పా దేవయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శి శంకర్ , జిల్లా ఆడ్ హాక్ ఎన్నికల కమిటీ అధ్యక్షులు అగ్గి రాములు కలిసి అందజేసి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఉడుతల వెంకన్న మాట్లాడుతూ తన ఏకగ్రీవ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య కు , జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య కు ప్రదాన కార్యదర్శి ఫోన్సెట్టి శంకర్ కు ఆడ్ హాక్ కమిటీ ఎన్నికల అధ్యక్షులు అగ్గి రాములు కు ఇల్లంతకుంట మండల అధ్యక్షులు యాస తిరుపతి మున్నూరు కాపు కుల బంధువులకు వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మున్నూరు కాపు సంఘం అబివృద్ధి కి కుల బంధువుల సమస్యల సాధనకు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి సహకారంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేసారు.

ఏ ఎన్ ఎం కుటుంబానికి అండగా నిలిచిన ఆర్ బి ఎస్ కె ఉద్యోగులు

కరీంనగర్ మే 29(వాయిస్ టుడే): నల్గొండ జిల్లా దేవరకొండ డివిజన్ ఆర్ బి ఎస్ కే మొబైల్ హెల్త్ టీం లో , నేషనల్ హెల్త్ మిషన్లో కాంట్రాక్ట్ ఏ ఎన్ ఎం గా విధులు నిర్వహిస్తున్న అసియా బేగం ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు . ప్రధానంగా నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి ఇన్సూరెన్స్ , రిస్క్ ఎలివేన్స్ లేకపోవడంతో నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేసే వివిధ కేడర్ ఉద్యోగులు, ఆర్ బి ఎస్ కే స్టాఫ్ ఉద్యోగులందరూ కలిసి రూ. 285,000 /- రెండు లక్షల ఎనబై ఐదు వేల రూపాయల ను మృతురాలు ఆసియా బేగం కుటుంబానికి చెక్కు రూపంలో అందించారు. ముఖ్యంగా ఆసియా బేగం ఆరు నెలల పాప పోషణ నిమిత్తము ఇట్టి మొత్తాన్ని అమ్మమ్మకు , తండ్రికి ఆర్బీఎస్కే రాష్ట్ర కార్యవర్గం చెక్ రూపంలో అందించింది . ఈ సందర్భంగా ఆసియా బేగం కుటుంబ సభ్యులు ఇచ్చిన మొత్తాన్ని పాప పేరు మీద ఫిక్స్ డిపాడ్ చేసి , ఆమె భవిష్యత్తుకు తగిన తోడ్పాటును అందిస్తామని పాప అమ్మమ్మ,తండ్రి ఆర్.బి.ఎస్.కె ప్రతినిధులకు హామీ ఇచ్చారు. .నేషనల్ హెల్త్ మిషన్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ కాంట్రాక్టు ఉద్యోగులకు రిస్క్ అలవెన్స్ , హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆర్.బి.ఎస్.కె అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఆర్బిఎస్కే గౌరవాధ్యక్షులు డాక్టర్ వలబోజు మోహన్ రావు ,అధ్యక్షులు డాక్టర్ గుండా రవీందర్,. ఆర్ బి ఎస్ కే రాష్ట్ర కోశాధికారి డాక్టర్ బి దుర్గాప్రసాద్ , దేవరకొండ మెడికల్ ఆఫీసర్ ఆర్ బి ఎస్ కే డాక్టర్ ఎస్ కే రసూల్ ,మెడికల్ ఆఫీసర్ రాష్ట్ర పల్లె దవఖానాల మెడికల్ ఆఫీసర్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వీరేంద్రనాథ్ ,ఫార్మసిస్టులు ఆర్ యాదగిరి ,వి బాలరాజు, ఎస్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా మే 29 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ సిద్దోగంలో భాగంగా బుధవారం అమ్మవారిని దర్శించుకున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట బీసీ విద్యార్థి నాయకులు పాప గారి వివంత్ గౌడ్,సాయి కిరణ్ గౌడ్, సంకీర్త గౌడ్, నరేందర్ గౌడ్, పాపగారి పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా కొండా దంపతుల వివాహ వార్షికోత్సవం

వరంగల్ మే 29 (వాయిస్ టుడే): వరంగల్ అండర్ రైల్వే గేట్ 34వ డివిజన్ భూపేష్ నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కరాటే ప్రభాకర్ దంపతుల ఆధ్వర్యంలో కొండా దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే ప్రభాకర్ మాట్లాడుతూ కొండా దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉంటూ నిరంతరం ప్రజా సేవ చేయాలనీ బడుగు బలహీన వర్గాల కు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిట్టి మల్ల శ్రీనివాసరావు, గజ్జల లింగమూర్తి, అజీర ,గణిపాక అంజమ్మ, శామంతుల కిరణ్, స్వరూప, ఉమా మహేశ్వరి, సంతోషిని, వెంకన్న ,రాజేష్, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో సుందర కాండ సహిత సుదర్శన యాగం

వరంగల్ మే 29 (వాయిస్ టుడే) శ్రీ హనుమద్గిరి ప్రసన్న ఆంజనేయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నాడు స్వామివారికి గోత్ర నామార్చిన తీర్థ ప్రసాద వినియోగం, ఉదయం 9:30 గంటలకు సుందరకాండ సహిత సుదర్శన మహా యాగం నిర్వహించనైనది అలాగే మధ్యాహ్నం 12 గంటలకు భజన కార్యక్రమం అనంతరం గత40 రోజుల నుండి స్వాములకు అన్నదానం కార్యక్రమం చేస్తునట్టు అధ్యక్షులు గందె కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శికనుకుంట్ల రవికుమార్ ఉమాదేవి దంపతులు కర్రుదశరథ్ కుమార్ లలిత సదానందం దంపతులు మొగులయ్య దంపతులు అనిల్ దంపతులు 20 జంటలు సుదర్శన యాగంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు కృష్ణమాచార్యులు హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు బ్రహ్మోత్సవాలు24-5-2024 శుక్రవారం నుండి 1-6- 20 24 శనివారం వరకు జరుపబడునన్నని, బుధవారం రోజు ఉదయం 7:00 నుండి 8:30 గంటల వరకు గణపతి పూజ పుణ్యవచనం జరిపించడమైనదనీ దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

మధర్ థెరిస్సా అనాదాశ్రమంలో రాష్ట్రమంత్రి కొండా సురేఖ వివాహ వార్షికోత్సవ వేడుకలు

వరంగల్ మే 29 (వాయిస్ టుడే): రాష్ట్ర తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవదాయ, ధర్మదాయ శాఖ తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ - మాజీ ఏమ్మెల్సీ మురళీధర్‌రావుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారు జీవిత కాలం సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని ప్రేమ, అభిమానం తో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ సోమ. లక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక కాశిబుగ్గ ఓ సీటీలో గల మధర్ థెరిస్సా పిల్లల అనాధ ఆశ్రమంలో అనాధ పిల్లలందరి సమక్షంలో కేక్ కట్ చేసి, పిల్లలకు కేక్, స్వీట్స్,చాక్లెట్స్, పండ్లుపంచి పెట్టడం జరిగి నట్లు సోమ లక్ష్మి తెలిపారు.

ఈ కార్యక్రమంలో 13 వ డివిజన్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ బొట్ల నితిన్, వరంగల్ తూర్పు సోషల్ మీడియా డివిజన్ కో ఆర్డినేటర్స్ రాజశేఖర్ నేత, సంతోషిని, రాజేష్, వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు బొట్ల ప్రసాద్, క్యాతం శ్రీనివాస్, అంకం రాజేష్ లతో పాటు మధర్ థెరిస్సా పిల్లల అనాధ ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నార సోమ లక్ష్మి తెలిపారు.

భద్రకాళి అమ్మ వారిని కుటుంబ సమేతం గా దర్శించు కున్న పాలకుర్తి ఎంఎల్ఎ యశస్విని-ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ మే-29 వాయిస్ టూడే: వరంగల్ భద్రకాళి అమ్మ వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేసిన పాలకుర్తి ఎంఎల్ఎ,యశస్విని-ఝాన్సిరెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ ఝాన్సీ-రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎంఎల్ఎ,యశస్విని-ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.,కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరు సుఖ-షంతోషాల తో వర్ధిల్లాలని కోరారు.తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆయురారోగ్యాల తో ఉండాలని కోరారు.

జెసిబి బక్కెట్ తగలి చికిత్స పొందుతూ మృతి

తొర్రూర్ మే 29 వాయిస్ టూడే: 28-మే-2024 నాడు ఉదయం 8 గంటల సమయం లో,నాంచారిమడూరు గ్రామం శివారు పటేల్ గూడెం వద్ద జాటోత్ కృష్ణ తండ్రి పేరు చంద్రు అను అతడు జెసిబి తో చెట్ల ను తొలిగిస్తున్న క్రమం లో అతని అన్న ఐన జాటోత్ యాకన్న తండ్రి పేరు చంద్రు 42 సంవత్సరాలు సోముల తండా పెద్దవంగర కు చెందిన అతను జెసిబి వెనకాల ఉండడం తో అది గమనించక చెట్టు ను తీసి వేయ గా అట్టి చెట్టు జాటోత్ యాకన్న పై పడుతుందడం తో చెట్టు ను తప్పించ బోయి యాకన్న కు జెసిబి బక్కెట్ తగల గా బలమైన గాయమై చికిత్స పొందతు ఎంజిఎం హాస్పిటల్ నందు ఈ రోజు ఉదయం 4 గంటల కి చని పోయాడు..నిర్లక్యం గా జెసిబి నడిపిన డ్రైవర్ జాటోత్ కృష్ణ పై మృతుని భార్య జాటోత్ రజిత పిర్యాదు మేరకు కేసు నమోదు,చేయడం,జరిగింది.

పన్ను ఎగవేతలో ఫస్ట్ ప్లేస్ అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ

ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న ఫ్యాక్టరీ ఆగడాలు

రెండు రోజుల క్రితం బయటపడ్డ ఎటువంటి అనుమతులు లేని బ్లాక్ బి బిల్డింగ్ ఫ్యాక్టరీ స్కూల్ బాగోతం

ఇప్పుడు గత 6 సంవత్సరాలగా ఎటువంటి అనుమతులు లేకుండా టాక్స్ లు కట్టకుండా నిర్మించిన లేబర్ కాలనీ

లికిత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని జిల్లా అధికారులు

పేరుకే నోటీసులు,ఎంక్వయిరీలు తర్వాత అంతా మామూలే

జిల్లాస్థాయిలో పెద్ద ఎత్తున ముడుపులు అందినట్లు గ్రామంలో ముచ్చట్లు

చరవాణిలో సైతం అందుబాటులోకి రాని చింతలపాలెం మండలం ఎంపిఓ

వాయిస్ టుడేన్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో గల అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆగడాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.గత రెండు రోజుల క్రితం బయటపడ్డ స్కూల్ బాగోతం ఇప్పటికీ దాని మీద ఎటువంటి చర్యలు లేవు పేరుకు నోటీసులు ఎంక్వయిరీలు ఇంతలోనే మరొకటి బయటకు వచ్చింది ఎటువంటి గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా గత ఆరు సంవత్సరాలు పైగా అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ పక్కన లేబర్ కాలనీ మూడు

ఎకరాలకు పైగా నిర్మించి ఇటువంటి టాక్సు అనుమతులు లేకుండా దర్జాగా నిర్వహిస్తున్నారు. ఇట్టి విషయాన్ని జిల్లా అధికారులకు లికిత పూర్వకంగా ఇచ్చిన ఎటువంటి యాక్షన్ జరగలేదని ఇకనైనా టాక్స్ రికవరీ నోటీసు జారీ చేసి గ్రామ పంచాయతీకి పూర్తి టాక్స్ కట్టేలా చర్యలు తీసుకొని గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని చింతలపాలెం ప్రజలు కోరుకుంటున్నారు.

చింతలపాలెం మండలం సిమెంట్ ఫ్యాక్టరీ యొక్క అక్రమ కట్టడాల గురించి జిల్లా స్థాయి అధికారులు వరకు లిఖితపూర్వకంగా తీసుకెళ్లాలని వారి నుంచి ఎటువంటి ఎంక్వైరీ కాని జరగలేదని జిల్లా స్థాయి అధికారులకు కంప్లైంట్ ఇచ్చే 40 రోజులు అవుతుంది కానీ యాక్షన్ మాత్రం నిల్ అనుమతులు లేకుండా కట్టే ఫ్యాక్టరీ యాజమాన్యానికి అయితే పూర్తి అనుకూలంగా ఉన్నారని అదే రెసిడెన్షియల్ ఇల్లు అయితే నోటీసులు మీద నోటీసులు జారీ చేసేవారని జిల్లా స్థాయి అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి అప్పుడు గాని వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది.

– కంప్లైంట్ దారుడు, వి. సంజీవ రెడ్డి

వాయిస్ టుడే కథనానికి స్పందించిన కలెక్టర్...

భవానిపేట చెరువునుండి నుండి అనుమతులు లేకుండా మట్టిని తరలించిన మల్యాద్రి పై కేసు నమోదు: కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరో మే 29 వాయిస్ టుడే: భవాని పేట చెరువు నుండి అనుమతులు లేకుండా మట్టిని తల్లిస్తున్న మల్లాద్రిపై కేసు నమోదు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం పాత్రికేయ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇటుక బట్టికి మట్టిని తరలించడంపై సంబంధిత అధికారులు వాయిస్ టుడే కథనం కు స్పందించి అధికారులు పోలీస్ కేసు నమోదు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

భవానిపేట చెరువు జిల్లా స్థాయి అధికారులకు కాసుల వరం

నేను మల్యాద్రిని ఏం చేసుకుంటావో చేసుకో అందరికీ మట్టాయి నన్ను ఏచి చేయలేవు...

కామారెడ్డి బ్యూరో మే 28 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవానిపేట చెరువు కామారెడ్డి జిల్లా స్థాయి అధికారులకు కాసుల వరం మరినిస్తుంది. పాత్రికేయులు వివరణ కోసం అధికారులను ప్రయత్నించగా తాళం సమన్వయ లోపంతో పొంతనలేని సమాధానం చెప్పడం దమ్మాయి మట్టాయని మల్యాద్రి చెప్పడం అది నిజమని నమ్మడం పాతేలవంతయింది. అయినప్పటికీ మరొక్కసారి వివరణ కోసమని ప్రయత్నించగా అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం అది రుజువు అయింది ఇలాంటి అధికారులను జిల్లా నుండి తొలగించాలని ప్రజలు భావిస్తున్నారు. ఇటుక బట్టీ నిర్మాణంలాంటి పలు అనేక నిబంధనలు ఉన్నాయి, విద్యుత్తు, విద్య, లేబర్, పిఫ్ట్స్ లేని వాహనాలకు అర్టీవో తాళ, క్రేంబింగ్ వాలర్, సైనర్లు వాహనాలు నడపడం పోలీసులు చూసి చూడనట్టు చూడకపోవడం, వాహనాల బ్రేక్ లైన్ అయిపోయిన నడపడం ఇలాంటి ఘటనలు నిబంధనలు కనినంగా ఉన్నాయి. మల్యాద్రి ఇటుకపాలి నిర్వాహకుడు జిల్లా స్థాయి అధికారులకు అందరికీ మామూలు ఇస్తాను ఏం చేసుకుంటారో చేసుకోండి రాసుకున్న నాకు పర్వాలేదు అదేదాపై అనేక అనుమానాలు వెలిబుచ్చాయి ఎవరికి ఇస్తారు ఎవరికి ఎంత బుట్ట చెప్తారు. పాత్రికేయులు వివరణ కోసరానికి ప్రయత్నించగా అధికారులు సమాధానాలు పాత్రికేయులను అయోమయంగా గురిచేసాయి, ఏం జరుగుతుంది అనేది పాత్రికేయులను అయోమయానికి గురిచేశాయి. సమగ్ర సీలిత్రినట్లు వ్యవహరిస్తున్న జిల్లా స్థాయి అధికారులు లేదా ఇటుక బట్టీ నిర్వాహకుడిపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.

కామారెడ్డి కలెక్టరేట్ లోని మహిళ సమైక్య క్యాంటీన్ ను బుధవారం సందర్శించిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని సునీత

కామారెడ్డి బ్యూరో మే 29 వాయిస్ టుడే: కామారెడ్డి కలెక్టరేట్ లోని శ్రీ లక్ష్మీ నరసింహ జిల్లా మహిళా సమైక్య క్యాంటీన్ ను బుధవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని సునీత సందర్శించారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. టీ పౌడర్ ను చూశారు. పరిశుభ్రత పాటించాలని సూచించారు. సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు రాజమణి, శోభ, లక్ష్మి, సులోచన, పుష్ప, లక్ష్మి డిపిఎం సుధాకర్, ఏపీఎం రాజేందర్, ప్రతినిధులు సంతోష్, రవీందర్ పాల్గొన్నారు.

రైస్ మిల్లులలో లారీలు గంటలకొద్దీ వేచి ఉండకుండా త్వరగా ధాన్యం దించుకోవాలి

అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ మిల్లర్లకు ఆదేశాలు

కామారెడ్డి బ్యూరో మే 29 వాయిస్ టుడే: రైస్ మిల్లులలో లారీలు గంటలకొద్దీ వేచి ఉండకుండా త్వరగా ధాన్యం దించుకోవాలని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం సదాశివనగర్ మండలంలో పలు రైస్ మిల్లులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు తో కలిసి కొనుగోళ్ల ప్రక్రియ, లోడింగ్, అన్ లోడింగ్ ను పరిశీలించి ఎట్టి పరిస్థితులలో మిల్లులకు వచ్చిన ధాన్యాన్నిఏ రోజుకారోజు దించుకోవాలని, లారీలను వెయిటింగ్ లో పెట్టుకోరాదన్నారు. సదాశివనగర్ లోని బాలాజీ రైస్ మిల్, పద్మావతి రైస్ మిల్, భవాని పల్లిలోని శ్రీ లక్ష్మి ఆగ్రో రైస్ మిల్, అడ్లూర్ యెల్లారెడ్డి లోని శ్రీ సాయి రైస్ మిల్లులను సందర్శించి స్థలాభావాలేమి వల్ల ఆరుబయట ధాన్యం దించుకోవడాన్ని అభినందిస్తూ త్వరగా అన్ లోడింగ్ చేసుకోవాలన్నారు. అనంతరం అడ్లూర్ యెల్లారెడ్డి లోని కేంద్రాలను సందర్శించి తూకం వేసి ఉన్న సంచులను త్వరగా లోడింగ్ చేసి పంపాలని, కల్లాలలో ఉన్న ధాన్యాన్ని తూకంవేయాలని అన్నారు. కుప్రియాల్ కేంద్రం పరిధిలో రైతులు గత రాత్రి ధాన్యం తీసుకురాగా ప్రమాణాల మేరకు కొనుగోలు చేయాలన్నారు. ఇంకా ఈ కేంద్రం పరిధిలో ఆరు ఎకరాల మేర ధాన్యం కోయ వలసి ఉందని, అట్టి ధాన్యాన్ని కూడా పూర్తిగా సేకరిస్తామన్నారు. బుధవారం 88 లారీలు సమకూర్చి 2,120 మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించామన్నారు. 327 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, ఇంకా 23 కేంద్రాలు మాత్రమే మిగిలిఉన్నాయని చంద్రమోహన్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 53,438 మంది రైతుల నుండి రూ.679 కోట్ల విలువల 3,03,580 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ. 623 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు.

ఈ నెల 3న కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

కామారెడ్డి బ్యూరో మే జూన్ 29 వాయిస్ టుడే: కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక ఈ నెల 31న ఉదయం 11 గంటలకు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో జరుగుతోందని కామారెడ్డి ఆర్డీవో రఘునాథ్ రావు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తామని చెప్పారు. కౌన్సిలర్లు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

ప్రతి హాస్పిటల్, క్లినిక్ డయాగ్నొస్టిక్ సెంటర్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 29) బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మీటింగ్ నిర్వహించడం జరిగినది, ఈ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ క్లినిక్ డయాగ్నొస్టిక్ సెంటర్ ,ఆయుర్వేదిక్, యునాని ,హోమియో, సిద్ధ, మరియు ఫిజియోథెరపీ క్లినిక్లు, తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడతాయి, ప్రతి హాస్పిటల్ ఐపి ,ఓపి, ఓటి, రిజిస్టర్స్, కేసు షీట్స్ మెయింటెన్ చేయాలి ,ప్రతి మూడు నెలలకి ఒకసారి జిల్లా వైద్యాధికారికి నమోదు ఐన వ్యాధులు పట్టిక పంపాలి, జిల్లాలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్స్ లో లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకొనబడును,జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కమిటీ ద్వారా ప్రతి ఒక్క హాస్పటల్ ని తనిఖీ చేయాలని తెలియజేయడం జరిగినది, ప్రతి హాస్పిటల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్. జె .వి .ఎల్ శిరీష, డాక్టర్ .రవిబాబు డి .సి. హెచ్ .ఎస్. డాక్టర్ సుకృత, డాక్టర్ రాజకుమార్ ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఐ.ఎం.ఏ. ప్రెసిడెంట్స్ డాక్టర్. ఏ. భాస్కరరావు రంగారావు, సుదర్శన్ డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

జిల్లాలో రైతులకు సరిపడా పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేయుటకు యంత్రాంగం యావత్తు కార్యాచరణ ప్రణాళికతో పనిచేస్తుంది

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరో మే 29 వాయిస్ టుడే: జిల్లాలో రైతులకు సరిపడా పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేయుటకు యంత్రాంగం యావత్తు కార్యాచరణ ప్రణాళికతో పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగుచేయుటకు 10,030 క్వింటాళ్ల జీలుగ, 2,362 క్వింటాళ్ల జనుము విత్తనాలు 80 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరాకు ఇండెంట్ పెట్టగా మొదటి విడతగా 5,200 క్వింటాళ్ల జీలుగ, 1,243 క్వింటాళ్ల జనుము విత్తనాలు వచ్చాయని రైతులకు టోకెన్ పద్ధతిన సరిపడా విత్తనాలను అందజేస్తున్నామన్నారు. కాగా రైతులు విత్తనాల కోసం క్యూ లైన్ లో నిలుస్తున్నారని, విత్తనాలు దొరకడం లేదని వచ్చిన వార్తకు స్పందించి వ్యవసాయాధికారులతో సమీక్షించి కామారెడ్డి పిఎసి లో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసి నాలుగు రోజులలో విత్తనాలు సరఫరా చేశామని, రైతులందరికీ అందరికి సాఫీగా విత్తనాలు అందాయని, తిరిగి క్షేమంగా వెళ్లారని కలెక్టర్ తెలిపారు. ఆరోపణలు వస్తుంటాయి, కానీ అధికారులు పారదర్శకంగా పనిచేస్తున్నారని వస్తావా లెక్కలు మాదగ్గర ఉంటాయని అన్నారు.

గత సంవత్సరం కంటే ఈ సారి అధికంగా విత్తనాలు సరఫరా కాగా త్వరలోనే అన్ని ప్రాంతాలలో ప్రణాళిక ప్రకారం రైతులకు అందజేస్తామన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా యంత్రాంగం పనిచేస్తున్నదని, వ్యవసాయ శాఖ సంచాలకుల వారు కూడా రైతులకు సరిపడా విత్తనాలను అందజేస్తామని చెప్పారని అన్నారు. రైతులు సంయమనం పాటించాలని, టోకెన్ వారీగా విత్తనాలు అందజేస్తామన్నారు. 104 మంది వ్యవసాయ విస్తరణాధికారులు తగు ఆదేశాలిచ్చామని, వారంతా క్షేత్ర స్థాయిలో ఉండి మానిటరింగ్ చేస్తున్నారని అన్నారు. సరిపడా విత్తనాలు అందడం లేదని ఏమైనా ఇబ్బందులుంటే 728894556 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు. పూర్తి పారదర్శకంగా ఆన్ లైన్ లో విత్తన సరఫరా జరుగుతున్నదని, విక్రయదారుని దగ్గర రిజిస్టర్ లో ప్రతిదీ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కల్తీ విత్తనాల వల్ల ఏ రైతు నష్టపోకుండా పోలీస్, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేశామని, వారు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారన్నారు. విత్తనాలు ఏ కంపెనీ, ఏ బ్యాచ్ అన్నది ప్రస్ఫుటంగా తెలుస్తున్నదని, రైతు నష్టపోతే చర్య తీసుకోవడానికి అవకాశముంటుందని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే సీడ్ యాక్ట్, పిడి ఆక్ట్ క్రింద కఠిన చర్యలు తీసుకుంటామాని హెచ్చరించారు.

అకాల వర్షాల వల్ల ఇబ్బందులెదురైనా వ్యవసాయ, రెవిన్యూ, సహకార శాఖలసిబ్బంది సమన్వయంతో కష్టపడి పనిచేయడం వల్ల జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాలకు గాను 330 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేశామనని, మరో 20 కేంద్రాలే మిగిలి ఉన్నాయని 2,3 రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. గత యాసంగిలో ఈ నాటికి రైతులకు 270 కోట్లు చెల్లిస్తే ఈ యాసంగిలో ఇప్పటి వరకు 612 కోట్లు చెల్లించామన్నారు. ట్యాబ్ ఎంట్రీ కూడా చాలా వేగవంతంగా జరుగుతున్నదని అన్నారు. వరినాట్లు ప్రారంభమయ్యాయని, రైతు వేదికలో అందుబాటులో ఉండే అధికారుల సలహాలు, సూచలను, మెళకువలు పాటించి అధిక దిగుబడి సాధించాలన్నారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స కోసం వచ్చిన వ్యక్తి అదృష్యం

వాయిస్ టుడే న్యూస్, మే 29 మేడిపల్లి : వ్యక్తి అదృష్యమయినా సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం చౌటబెట్ల గ్రామానికి చెందిన గడ్డం చిన్న కాషన్న (80)అనుశ్రీ కాలనీ బోడుప్పల్ కి చెందిన కుమారుడు గడ్డం పురేందర్ వద్దకు వైద్యం కోసం వచ్చి చికిత్స చేయించుకుంటున్నాడు, ఈ సందర్భంగా ఈ నెల 27 తేదీ నుండి ఎవరికి చెప్పకుండా ఇంటినుండి బయటకు వెళ్లి ఇప్పటివరకు కనిపించటం లేదని కుమారుడు మేడిపల్లి పి ఎస్ లో మే 28 న పిర్యాదు చేసారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని సంబంధిత వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఈ కింది నంబర్లకు కాల్ చేయాలనీ పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలపవలసిన ఫోన్ నంబర్స్ 9381956011,8712594415.

12 బుల్లెట్ బండ్లను సీజ్...

- కామారెడ్డి పటం సీఐ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి బ్యూరో మే 29 వాయిస్ టుడే: కామారెడ్డి పట్టణ పరిధిలో ఎక్కువ మోతాదులో శబ్ద కాలుష్యాన్ని చేస్తున్న బుల్లెట్ బండ్లపై స్పెషల్ డ్రైవ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా 12 బుల్లెట్ బండ్లను సీజ్ చేయడం జరిగింది సీఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజలందరికీ ముఖ్యమైన విన్నపము ఏమనగా, మీమీ ఏరియాలలో, కాలనీలలో ఎవరైనా వ్యక్తులు అధిక శబ్ద కాలుష్యం చేయు సైలెన్సర్లను వాడుతూ మోటారుసైకిళ్లను నడిపించినట్లయితే, మోటార్ సైకిల్ ల యొక్క నంబర్లను నోట్ చేసుకొని పోలీసు వారికి తెలియజేసినట్లయితే, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని, ఆ వాహనాలను స్వాధీనపరచుకోవడం జరిగిందన్నారు..మోటారు వాహనాల చట్టంలో ఉన్న నిబంధనలను అతిక్రమిస్తూ కొంతమంది యువకులు వారి యొక్క మోటారు సైకిళ్లకు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సైలెన్సర్లను వాడుతూ సాధారణ ప్రజానీకానికి తీవ్ర అసౌకర్యాలను కలిగిస్తున్నారు. వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొనబడతాయి. ఇకనైనా అలాంటి ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సైలెన్సర్లను వాడుతున్న మోటారు వాహనాల యజమానులు వాటిని తొలగించి నిబంధనల ప్రకారం గా ఉన్నటువంటి సైలెన్సను వాడుకోవాలని హెచ్చరించారు.

'బడి బాట' బాధ్యత జిల్లా కలెక్టర్లదే

జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం

మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, మే 29: రాష్ట్రంలో బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని, జిల్లా స్థాయిలో వారు ముందుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను అధికారులు బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రాంతాల్లో టీచర్లు, అధికారులు బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సి ఉంటుంది. అలాగే పిల్లల తల్లిదండ్రుల్లో చదువు పట్ల అవగాహన కల్పించాలి. గురువారంలోపు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయా విభాగాల అధికారులతో సమీక్షించాల్సి ఉంటుంది. బడి బాట కార్యక్రమం కోసం జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలి.

కొండగట్టు జాతరకు ప్రత్యేక అధికారుల నియామకం

హనుమాన్ జయంతి ఉత్సవ ఏర్పాట్లపై దేవాదాయ శాఖ కమిషనర్ సమీక్ష

హైదరాబాద్, మే 29: కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో జూన్ 1న జరిగే హనుమాన్ జయంతి ఉత్సవ ఏర్పాట్లపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు బుధవారం సమీక్ష నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర పనుల పర్యవేక్షణకు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్లు రామకృష్ణ, వినోద్ రెడ్డిని ప్రత్యేక అధికారులుగా నియమించారు.

అధికారులను అడ్డుపెట్టుకొని పేదవాడిపై పెత్తనం

వసుళ్ళ మూటకు జై కొడుతున్న మేడిపల్లి అధికారులు..!

నిజాలు తెలవకుండా రాస్తున్న పత్రికలు - వాసూరి ఉప్పలయ్య కాలనీ వ్యవస్థాపకులు..!

వాయిస్ టుడే న్యూస్, మే 29 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్ కాలనీ పరిధిలోని నాయి బ్రాహ్మణ కులస్తుని నేను కె. సంజీవ, బోడుప్పల్ కు వచ్చి గత 24 సంవత్సరాలు గడుస్తున్నా యి, అప్పటి ప్రభుత్వం మా కాలనీలో దాదాపు హెచ్.ఎం.డి.ఏ . హుడా లే ఔట్ కు దగ్గరలో ఉన్నఖాళీ స్థలంలో సుమారు 68 పట్టాలు బై నెంబర్లతో అప్పటి అధికారులు మంజూరు చేసి అందరికీ ఇవ్వడం జరిగింది. దేవేందర్ నగర్ కాలనీ వ్యవస్థాపకులు మా కాలనీలో మంగలి వారు లేనందున నన్ను అప్పటి అధికారులకు చెప్పి అందరితో సహా నాకు పట్టా సర్టిఫికెట్లు ఇప్పించడం జరిగింది. అప్పట్లో రూపాయి రూపాయి జమ చేసుకొని, నాకు కేటాయించిన స్థలంలో ఒక చిన్న కట్టలతో మంగలి షాపును నిర్మించాను. తదుపరి కొద్దిరోజుల తర్వాత పాత ఇనుప రేకులతో షాపును నిర్మించుకున్నాను. కొద్ది

రోజుల్లో సిమెంట్ గోడలతో సిమెంట్ రేకులు వేసుకొని ఒక రూమును నిర్మించుకున్నాను. గత 15 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ కి పన్ను కడుతున్నాను. అప్పటినుండి ఇప్పటివరకు కార్పొరేషన్ కి ఇంటి పన్ను కడుతున్నాను. నా ప్రక్కన ఉన్న ప్రభుత్వ స్థలం గార్డెన్ లో చిన్నపిల్లలు క్రికెట్ ఆడటం వలన నా ఇంటి రేకులు, పలిగి పోయినాయి. చెత్తు(స్లాప్) పోసుకోవడానికి చిట్టి వేసి ఆ డబ్బులతో నేను ఇంటి నిర్మాణం చేస్తుండగా, కొంతమంది కాలనీ వ్యక్తులు ఈ స్థలం గవర్నమెంట్ స్థలం అని ఒక్క ఇంచ్ కూడా జరగవద్దని బెదిరింపులు చేస్తున్నారు. వెంటనే ప్రవేట్ లాయర్ ని ఆశ్రయించాను, నా ఇంటి పేపర్లను ఇవ్వడంతో కోర్టు ద్వారా నాకు ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది. నా ఇంటి స్థలం కు సంబంధించిన పత్రాలు అన్ని మేడిపల్లి తాహాసిల్దార్ కి ఇవ్వడం జరిగింది. మేడిపల్లి తాహాసిల్దార్ కోర్టు ద్వారా ఉన్నందున నీ స్థలంని మేము ఏమి చేయలేమని మాకు హామీ ఇవ్వడంతో మేము ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నాము. ఇప్పుడు కొంతమంది వ్యక్తులు ఐదు లక్షల రూపాయలు ఇవ్వు లేకుంటే నీ ఇల్లును ఎట్లా కడతావో అని బెదిరిస్తున్నారు. ఈ నిర్మాణాన్ని అడ్డుకొని ఎమ్మార్వో కి ఫిర్యాదు చేసినారు. మొన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసినారు. నన్ను చాలా ఇబ్బంది పెడుతూ నాకు గత సంవత్సరం గుండె ఆపరేషన్ జరిగింది. అయినా ప్రతి ఒక్కరిని బ్రతిమలాడుకుని నిర్మాణం చేసుకుంటా అనుకునే సమయంలో నిన్న కొన్ని పత్రికలో వార్తల్లో రావడంతో మళ్లీ నాకు భయంతో ఏమి చేయాలో తోచలేని స్థితిలో ఉన్నాను. నాకు కాలనీవాసులు కొంతమంది సహాయం చేస్తూ ఉన్నారు. వారిని లంచాలు తీసుకున్నారు అని నోటికొచ్చినట్లు తిడుతున్నారు. దయచేసి పత్రికా మీడియా, సోదరులు, అధికారులు బోడుప్పల్ పెద్దలు, నాకు న్యాయం చేయగలరని కోరుచున్నాను.

దేవేందర్ నగర్ కాలనీ వ్యవస్థాపకులు వాసూరి ఉప్పలయ్య, మాట్లాడుతూ. బతుకుదేరువు కోసం వివిధ ప్రాంతాల నుండి హైదరాబాదుకు వచ్చిన ప్రజలకు 35 సంవత్సరాలు పోరాటం చేసి పేద ప్రజల్ని ఏకం చేసి అప్పటి ప్రభుత్వం ద్వారా సుమారు 500 పట్టా సర్టిఫికెట్లు,60 గజాల స్థలంలలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఇదే ప్రాంతంలో కొంతమంది రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని పేదవాడి పై జులుం చూపిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారు. పేదవాడు 60 గజాల్లో ఇల్లు నిర్మాణం చేసుకుంటే వీరికి లంచాలు ఇవ్వకుంటే అనేక ఇబ్బందులు పెడుతూ వసూలు చేసుకుంటున్నారు. ఈ వసుళ్ళ దొంగలను భర్రతం పట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేసినారు.

మహిళా సంఘాలకు కుట్టు మిషన్లు వితరణ

చేవెళ్ల..మే 29(వాయిస్ టుడే)తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టి డి ఎఫ్)వనిత చేయూత ప్రాజెక్ట్ లో భాగంగా, రంగారెడ్డి జిల్లా,శంకర్ పల్లి మండలం, మోకిలా గ్రామంలో మహిళ సంఘాల మహిళలకు పది కుట్టు మిషన్లు,టి డి ఎఫ్ వనిత చేయూత అధ్యక్షురాలు శ్రీమతి వాణి అందజేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ కుట్టే బాధ్యత ఈ సంఘాలకు ఇచ్చారు అన్నారు. మోకిలా మహిళ శక్తి సంఘాల విజ్ఞప్తి మేరకు టి డి ఎఫ్ ముందుకు వచ్చి వారికి పది కొట్టు మిషిన్లు వితరణ చేశారు. టి డి ఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ మహిళ సాధికారత కోసం చేస్తున్న పనిని కొనియాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేస్తున్నందుకు గర్వంగా ఉందని తెలియజేశారు. ముఖ్యంగా మహిళా సంఘాలు వారికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి మోకిలా స్కూల్ హెడ్మాస్టర్ పద్మజ, వి ఆర్ వో సుజాత,అమ్మ ఆదర్శ కమిటీ మెంబరు పద్మ,కమ్యూనిటీ కోఆర్డినేటర్ సుధాకర్,భీమయ్య, అనంతయ్య,అశోక్ మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బాలకృష్ణ

గ్రామదేవతల ఆలయ నిర్మాణానికి రూ.31,000/-లు విరాళం

షాద్ నగర్/ వాయిస్ టుడే /మే 29: ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బాలకృష్ణ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆలయాల పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బాలకృష్ణ తన వంతు సహాయంగా రూ 31,000/- వేల రూపాయలను విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు విరాళంకు సంబంధించిన చెక్కును మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి మనిషిలో ఆధ్యాత్మిక భావన ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,గణేష్ గౌడ్,వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్,బండి కృష్ణ,జాంగిర్,బండి శ్రావణ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కరెంట్ షార్ట్‌తో 1,20,000 వేల విలువగల గేదె మృతి

కళ్ళ ముందే గేదె మరణించడంతో యజమానుల రోదనలు మిన్నంటాయి

ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతు ఆవేదన

వాయిస్ టుడే మే 30 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా కరెంట్ షాక్ తో 1,20,000 వేల విలువ గల గేదె మృతి చెందిన సంఘటన మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఉదయం రైతు కొరివి మాదారి పొలం వద్ద కు రోజువారీగా గేదెను పొలాల్లోకి తోలుకొని వెళ్లారు. గేదె మేత మేస్తున్న క్రమంలో అనుకోకుండా పక్కనే ఉన్న స్థంభం యొక్క సపోర్టు వైరుకు గేదె తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్తంభం యొక్క సపోర్టు వైరుకు క్యాసారం లేనందున గేదె విద్యుత్ ఘాతానికి గురైనట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి మరియు స్థానిక పోలీస్ కి సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని గేదె మృతి గురించి పరిశీలించారు. స్థానిక పోలీస్ సిబ్బంది కేసు నమోదు చేసి మరణానికి గల కారణాలను దర్యాప్తు చేస్తామని రైతుకు తెలిపినారు. ఒక్కసారిగా 1,20,000 రూపాయలు గల గేది మృతి చెందడంతో రైతు కొరివి మాదారి కుటుంబాల్లో విషాదఛాయలు అల్లుకున్నాయి. రైతు స్థానిక విద్యుత్ మరియు పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ తనది నిరుపేద కుటుంబమని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

స్మశాన వాటిక కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి

వాయిస్ టుడే మే 30 (సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి): జగదేవపూర్ మండలంలోని మునిగడప గ్రామంలో స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ కబ్జా చేసిన గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి అన్నారు. దాదాపు పది సంవత్సరాల క్రితం స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ మునిగడప రెవిన్యూ పరిధిలో నిర్మించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్ రెడ్డి స్మశాన వాటిక ప్రక్కన ల్యాండ్ కొనుగోలు చేసి దానితోపాటు స్మశాన వాటిక స్థలాన్ని డంపింగ్ యార్డ్ స్థలాన్ని కబ్జా చేసి మునిగడప రెవెన్యూ పరిధిలో ఉన్న భూమిని గొల్లపల్లి గ్రామానికి చెందిన వెంకట రెడ్డి ఆక్రమించారు. అతనిపై చర్యలు తీసుకోవాలని జగదేవపూర్ మండల తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. తహసిల్దార్ మాట్లాడుతూ స్మశాన వాటిక కబ్జా చేసిన భూమిని ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కురాడపు దాసు, కురాడపు బాలింగం, క్షీల సాగర్ దశరథ పాల్గొన్నారు.